# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21, మే 2023 — 16 పేజీలు


# మోదం.. ఖేదం



2లో...

- రూ.2000 నోట్లు రద్దుతో కొందరికి సంతోషం కొందరికి భాదాకరం
- 2 వేల నోటు రద్దుతో సందిగ్ధంలో రాజకీయ నాయకులు
- మే 23 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంక్‌లలో మార్చుకోవచ్చు
- మార్పిడికి 4 నెలలు మాత్రమే సమయం
- రోజుకు ఒక వ్యక్తి 20 వేలు మాత్రమే మార్చుకొనే అవకాశం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** మరోసారి కేంద్ర ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ ఎడాది ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రెండు వేల నోట్లు రద్దుతో రాజకీయ నాయకులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దు
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల నిర్వహించాలని అన్నారు.

2వ పేజీలో...



# కరీంనగర్‌కు ఆధ్యాత్మిక శోభ



- మినీ తిరుమలగా కరీంనగర్
- టిటిడి సహకారంతో 20కోట్లతో 10 ఎకరాల స్థలంలో అద్భుతంగా వెంకన్న ఆలయ నిర్మాణం
- ఈనెల 31 టీటీడి ఆలయ నిర్మాణానికి భూమి పూజ
- వెంకన్న ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లో టిటిడి ఆలయ నిర్మాణంతో నగరానికి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కరీంనగర్ పద్మనగర్‌లో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మించే స్థలాన్ని, భూమి పూజ పనులను టీటీడీ అధికారులు, స్థపతులతో కలసి మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు.

2 లో..





వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

Help line 70326 56965 81860 86864

SRR IMAGING & DIAGNOSTIC CENTRE

Jambigadde JGL

CT Scan 32 slice

CT- Brain

CT - Abdomen.

CT - chest

CT - KUB

CT- Angio

Digital X-Ray

Pathological Lab

SRR Imaging & Diagnostic Center



జంబిగద్దె చౌరస్తా, జగిత్యాల జిల్లా




# 8-2-268/1/D/A, Plot No.: 7, Aurora Colony, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034.
Tel: +91 40 2355 4571, +91 40 4855 2178/79,
E-mail: mrkrconstructions@gmail.com.

వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అమ్మ చెస్ట్ హాస్పిటల్

జమ్మిగద్దె దగ్గర, జగిత్యాల. సెల్: 8106436677, 9052748971

మా ప్రత్యేక వైద్య చికిత్సలు:

- జ్వరము ◆ దమ్ము ◆ దగ్గు ◆ ఆయాసం ◆ టి.బి.
- ఆస్తమా ◆ COPD అలర్జీ ◆ దగ్గులో తెమడ
- రక్తము పడుట ◆ ఊపిరితిత్తులలో నీరు ◆ నిమ్ము ◆ నంజు
- సిగిరేట్ వల్ల వచ్చే వ్యాదులు ◆ ఛాతి ఎక్స్‌రేలో మచ్చలు

ఇతర ఛాతి వ్యాధులు మరియు జనరల్ వ్యాధుల స్పెషలిస్ట్



డా॥ నైమిషా రేపాక
యం.బి.బి.యస్. యం.డి.
(పల్మనాలజిస్ట్) (ఉస్మానియా)
గోల్డ్ మెడలిస్ట్
చెస్ట్ ఫిజిషియన్

# మోదం.. ఖేదం

మొదటి పేజి తురువాయి..

భారత దేశంలోని అనేక రాష్ట్రాలలోని ప్రముఖ రాజకీయ నాయకులు 2 వేల నోట్లు బ్లాక్ చేసినట్లు అనేకమంది నోట వినిపిస్తున్నమాట. దానికి అనేగుణంగానే నోట్లు రద్దు చేస్తున్నట్లు అర్ బిఐ ప్రకటించగానే అనేక మంది ప్రజా ప్రతినిదుల ఆందోళనకు గురౌతున్నట్లు సమాచారం భారతీయ రిజర్వు బ్యాంక్ 2 వేల రూపాయల నోట్లును రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించి ఆదేశాలు జారీచేసింది. ఇకపై ఈ నోట్లను మార్కెట్లో ఉంచవద్దని బ్యాంక్‌లకు ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది. ఎవరి వద్దనైన ఈ నోట్లు కలిగి ఉన్నట్లు అయితే వారు మే 23 నుండి అన్ని బ్యాంక్‌లతో పాటు 19 ఆర్‌బిఐ రీజనల్ బ్రాంచ్‌లలో మార్చుకోవచ్చునని ఆదేశించింది. 2 వేల నోట్లు సెప్టెంబర్ 30 వరకు మార్చుకునే అవకాశం ఉన్నది. కాగా ఒక వ్యక్తి రోజుకు రూ. 20 వేలు మాత్రమే మార్చుకోనే వీలుందని తెలిపింది. కాగా ఈ సంవత్సరం ఎన్నికలు జరుగుతుండగా ఆర్‌బిఐ 2 వేల నోట్లు విషయంలో ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకోవడంతో రాజకీయ వర్గాలలో చర్చనీయాశమైంది. ఈ నేపథ్యంలో గతంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రదానమంత్రి మోడీ డిమానిటైజేషన్ చేసిన తర్వాత 2016 వ సంవత్సరం నుంచి మార్కెట్లో ఈ 2 వేల నోట్లు చళామనిలో ఉంది. ఈ నోటు చలామణిపై మొదటి నుండి అనేక అనుమానాలు ఉన్నాయి. కాగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ 2 వేల నోట్లు మార్కెట్లో కనిపించడం లేదు. కాగ గత కొంత కాలం క్రితం నుండి ఈ నోట్లను ప్రింటింగ్‌ను నిలిపి వేసినట్లు ఆర్‌బిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2 వేల నోట్లును వెనక్కి తీసుకోవాలని తాజాగా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకోవడంతో అనేక మంది రాజకీయ నాయకుల గుండెలలో రైళ్లు పరుగెడుతున్నట్లు సమాచారం. కాగ ఈ నిర్ణయంతో బ్లాక్ మని విషయం మరోసారి తెరపైకి వచ్చినట్లు అయింది. ఇప్పటికే పెద్దఎత్తున రూ 2 వేల నోట్లు దాచిపెట్టుకున్న వారిలో ఆందోళన వ్యక్తం అవుతుంది. కాగ ఈ దాచి పెట్టిన నోట్లు ఎలా మార్కెట్‌లోకి తేవాలి, ఎలా ఖర్చు పెట్టాలి ఎలా వైట్ మనీగా మార్చాలి. 4 నెలల సమయం మాత్రమే ఉండడంతో 2 వేల నోట్లు బ్లాక్ చేసిన వ్యక్తులు ఆందోళన చెందుతూ తర్జన బర్జన పడుతున్నట్లు సమాచారం.

**2 వేల నోట్ల రద్దు మంచి నిర్ణయం ..బోనగిరి సురేష్, వ్యాపారి జగిత్యాల**



రెండు వేల రూపాయల నోట్లు చూడక 8 నెలలు కావస్తుంది. సామాన్య ప్రజలకు ఎలాంటి నష్టం లేదు. రాజకీయ నాయకులకు నష్టం ఉండవచ్చు ఎందుకంటే ఈ సంవత్సంరలో ఎన్నికలు ఉన్నాయికాబట్టి. డిజిటాల్ ఇండయాను స్వాగతిస్తున్నాం. డిజిటల్ ద్వారా డబ్బులను ట్రాన్స్‌పర్ చేసుకుంటే అందరికి లాభాలు ఉంటాయి. ఎలాంటి అవకతవకలకు పాల్పడరు. 500 వందల రూపాయల నోట్లు కూడ రద్దు చేయాలి 50, 100, 200 ల రూపాయల నోట్లు మాత్రమే ఉండాలి. దీంతో అందరు డిజిటల్ ద్వారా గూగుల్, పోన్ ఫే ద్వారా డబ్బులు ట్రాన్స్‌పర్ చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పెద్ద నోట్ల డబ్బులు దాచి పెట్టడానికి వీలు ఉండదు. రెండు వేల నోట్లు రద్దుతో నల్లదనం మొత్తం బయటకు వస్తుంది. ఆర్‌బిఐ చాల మంచి నిర్ణయం తీసుకుంది. నోట్ల మార్పిడి విషయంలో ప్రభుత్వాలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

**2 వేల నోట్ల రద్దుతో బ్లాక్ మనీ బయటకు వస్తుంది.. సూల శ్రీనివాస్ ఏఎంసి మాజి డైరెక్టర్ జగిత్యాల**



2 వేల నోట్లు రద్దుతో అన్యాయంగా అక్రమంగా దాచుకున్న 2 వేల నోట్ల నల్లదనం డబ్బు నేడు బయటకు వచ్చేస్తుంది. రెండు వేల నోట్లు నేను చూడక ఎన్నో నెలలు కావస్తుంది. గతంతో నోట్లు రద్దు అయినట్లు ఇబ్బందులు కాకుండా ఈ రెండు వేల నోట్లు మార్పిడి బ్యాంక్‌లలో నిభందనల ప్రకారం జరుగాలి. ఇప్పుడు బ్లాక్ మని భయటకు వస్తుంది. డబ్బులు మార్చుకునే విదానం అందరికి ఒకే విదంగా ఉండాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంక్‌లపై పత్యేక దృష్టి పెట్టాలి. బ్లాకు మని బయటకు వస్తుంది కాబట్టి బ్యాంక్‌లలో మార్చేటపుడు చాల జాగ్రత్తలు తీసుకోవాలి. డబ్బులు మార్పిడి విషయంలో ఎలాంటి అవక తవకలు జరుగకుండా చూడాలి సామాన్యనకి, ధనవంతునికి, రాజకీయ నాయకునికి డబ్బులు మార్పిడి విషయంలో ఒకే విదంగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# కరీంనగర్‌కు ఆధ్యాత్మిక శోభ

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సారధ్యంలో తెలంగాణలో అన్ని కులాలు, మతాలవారు సమానంగా కరీంనగర్‌లో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మించాలని సీఎం సంకల్పించారని అన్నారు. ఏ రాష్ట్రంలో అయినా టీటీడీ వారు ఒక రాష్ట్రంలో ఒకే ఆలయాన్ని నిర్మిస్తారని, ఇప్పటికే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో టీటీడీ ఆలయం ఉందని, తెలంగాణ ప్రజల ఇష్ట దైవం అయిన శ్రీవారి ఆలయం కరీంనగర్‌లో నిర్మించాలని ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్, కావేరి భాస్కరరావు, దివకొండ దామోదర్‌రావు తాను కలిసి సీఎంకి విన్నవించడంతో సీఎం ప్రత్యేక చొరవతో కరీంనగర్‌లో మరో ఆలయం నిర్మిచేందుకు టీటీడీ వారు అంగీకరించారని, పద్మనగర్‌లో 10 ఎకరాల స్థలంలో 20 కోట్లతో టీటీడీ వారి సహకారంతో అద్భుతంగా శ్రీవారి ఆలయం నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఆలయ నిర్మాణ పనుల కోసం ఇటీవలనే తిరుమల తిరుపతిని సందర్శించి టీటీడీ బోర్డు మీటింగులో ఆలయ నిర్మాణ పత్రాలను, పనుల టెండర్ల ప్రక్రియ గురించి కులంకషంగా చర్చించి వచ్చామని అన్నారు. ఈనెల 31న టీటీడీ ఆలయ నిర్మాణని భూమి పూజ చేస్తున్నామని, ఆలయ భూమి పూజకు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డితోపాటు ఏవో ధర్మరెడ్డి, జేఈవోలు, వేద పండితులు హాజరవుతారని వెల్లడించారు. ఆలయ నిర్మాణ పనులు ఏడాదిన్నరలో పూర్తి అవుతుందని వెల్లడించారు. కరీంనగర్ ప్రజలంతా భూమిపూజకు హాజరు కావాలని అన్నారు. అదే రోజు సాయంత్రం శ్రీనివాస కల్యాణం చేసేందుకు జరుపుతున్నామని, ఏర్పాట్లు కూడా చురుకుగా సాగుతున్నయని అన్నారు. దాని కోసం 3 ఏనుగులను తెప్పిస్తున్నామని అన్నారు. ఈనెల 22న మొదటి పూజ స్వామి వారి గర్భగుడి వద్ద బుకర్షణ పూజ జరుగుతుందని, మొదట భూమిని శుద్ధి చేసి భూమిలో నవధాన్యాలు నాటి అవి మొలకెత్తిన తర్వాత ఆ గడ్డిని గోవులకు ఆహారంగా వేస్తామని అన్నారు. ఈ పూజకు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షకులు విచేస్తున్నారని అన్నారు. 10 ఎకరాల స్థలంలో గర్భగుడి 30 గుంటల్లో నిర్మాణం చేస్తామని, తూర్పులో ఒక అద్భుతమైన బావి ఉటుందని, ఎడమై వైపు కోనేరు, మండపాలు, ఆలయ సిబ్బంది గదులు ఉంటాయని అన్నారు. ఇప్పటికే డిజైన్‌లు, ప్లాన్‌లు సిద్ధంచేసామని వెల్లడించారు. ఆలయ నిర్మాణం పూర్తయితే మినీ కరీంనగర్ మినీ తిరుమలగా వెలుగొందనుందని అన్నారు. ఆలయ కట్టడాలు పూజ విధానం తిరుమల తిరుపతి దేవస్థానంలో లాగే ఉంటాయని అన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు టీటీడీ అధికారులతో పాటు ఒక నోడల్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీరంతా ఇక్కడే ఉండి ఆలయ నిర్మాణం పనులు పర్యవేక్షిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింహ మూర్తి, డిఈ నాగరాజు, ఏఈ చల్మానాయక్, అసిస్టెంట్ స్థపతి రవికాంత్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్, పిల్లి మహేష్, సుమన్‌రావు, డైరెక్టర్ నేతి రవివర్మ, మిడిదొడ్డి నవీన్, కర్ర సూర్య శేఖర్ పాల్గొన్నారు.

# సిఎం కప్ జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

సిఎం కప్ 2023 జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సమీక్షించారు. మే 22 నుంచి మే 24 వరకు గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సిమ్మింగ్ పోటీలు సింగరేణి సి వ్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించాలని సూచించారు. క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికేట్లు, మెడల్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి దృష్ట్యా క్రీడల నిర్వహణకు అవసరమైన తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మే 22న ఉదయం కబడ్డీ, ఫుట్ బాల్, వాలీ బాల్ పోటీలు, సాయంత్రం బ్యాట్మింటన్ పోటీలుంటాయని, మే 23న ఉదయం ఖోఖో, స్విమ్మింగ్, బాసెక్ బాల్, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్, రెజ్లింగ్, బ్యాడ్మింటన్ పోటీలు, మే 24న ఉదయం బ్యాడ్మింటన్, బాక్సింగ పోటీల ముగింపు కార్యక్రమంలో బహుమతుల ప్రదానోత్సవం చేపడుతామని తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, రామగుండం మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు తదితరులున్నారు.



## పాఠకుల సౌకర్యార్థం గ్రంథాలయ

# శాశ్వత భవనాల ఏర్పాటుకు చర్యలు

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని పాఠకుల సౌకర్యార్థం జూన్ మొదటి వారంఓల గ్రంథాలయాల శాశ్వత భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. శనివారం ఐటిఐ కళాశాల సమీపంలో గల జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పాల్గొన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సహకారంతో జూలపల్లి, పెద్దపల్లి, కమాన్‌పూర్ ఓదెలు, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో గ్రంథాలయ శాశ్వత భవన నిర్మాణాలకు స్థల కేటాయింపులు జరిగాయన ఇతెలిపారు. గ్రంథాలయాల శాశ్వత భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన నిధులును, సిఎస్ఆర్ నిధులు, గ్రంథాలయ నిధులు వినియోగిస్తున్నామని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కోటి రూపాయలతో, జూలపల్లిలో 50లక్షల రూపాయలతో, కమాన్‌పూర్, ధర్మారం, కాల్వ శ్రీరాంపూర్ గ్రామాలలో 40లక్షల రూపాయలతో గ్రంథాలయాల శాశ్వత భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఇజ్జగిరి రాజు, గుడిసె గట్టయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ పెద్దపల్లి కార్యదర్శి సరిత, మండల విద్యాధికారి సుదర్శన్ కుమార్, జిల్లా వయోజన విద్య డివిజన్ శాఖ అధికారి శ్రీనివాస్, డిపిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఖధీర్, గ్రంథాలయ సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటి పేజి తురువాయి..



శనివారం జగిత్యాల మండలం రూరల్, చల్‌గల్ గ్రామంలో ఐకెపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల తీరు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత పంట కొనుగోలు చేశారు. ఇంకా ఎంత కొనాల్సి ఉంది. తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యంను తీసుకువచ్చిన వెంటనే తేమ శాతం పరిశీలించి నిర్ణీత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోళ్లు నిర్వహించాలని ఓపియంఎస్‌లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీలు కొరత లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే లోడింగ్ రైస్ మిల్లులను తరలించాలని చెప్పారు. తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామం పంచాయతీలో ప్రత్యేక పరిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం చల్‌గల్ గ్రామం పంచాయతీలోని జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష. ఈ కార్యక్రమంలో సంబంధించిన జిల్లా అధికారులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగలు బాబోయ్ దొంగలు



## గొర్రెల దొంగలు

## రాత్రి వేళలో గొర్రెల దొంగతనం

## గొర్రెల కాపరులపై మత్తుమందు చల్లి గొర్రెల దొంగతనం

## 15 రోజులలో రెండు చోట్ల దొంగతనం

## ఈ నెల 3న సోమన్‌పల్లిలో 15 గొర్రెల దొంగతనం

## వారం రోజులలోనే గొపాల్ రావ్ పేటలో 10 గొర్రెల దొంగతనం

## ఇప్పటికి ఆచూకి లభ్యం కాని వైనం

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:*

ఎలాంటి కష్టం చేయకుండానే డబ్బులు సంపాదించవచ్చని దొంగలు కొత్త అవతారమెత్తి రాత్రి సమయాల్లో గొర్రెల మందపై పడి వారికి ఇష్ట మచ్చిన గొర్రెలను దొంగిలించుకోని సోమ్ము చేసుకుంటున్నారు. దొంగిలించిన గొర్రెలను ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడమా లేదా తెల్లవారే సరికి వదించి మాంసాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ నెల 3వ తేదిన జగిత్యాల మండలం సోమన్‌పల్లి గ్రామంలో బైరి లస్మయ్య తో పాటు మరో ఇద్దరికి చెందిన గొర్రెలను సోమన్ పల్లి గ్రామ శివారులోని మహలక్ష్మి అమ్మ గుడి దగ్గర బోరండ్ల పాపి రెడ్డి అనే రైతు పంట భూమిలో గొర్రెల మంద పెట్టు కున్నారు. కాగా అదే రోజు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గొర్రెల మంద వద్దకు వచ్చి అక్కడ పడుకున్న లస్మయ్య మరో వ్యక్తి పైన ఎదో మత్తు మందును చల్లారు. వారు మత్తులోకి పోయాక 13 అడ గోర్రెలు, 2 పోట్టేళ్లు ను ఎత్తుకోని పోయినారు. కొంత దూరం పోయాక లస్మయ్యకు మేలువ వచ్చి చూసే సరికి వ్యాను దూరం వెల్లి పోయింది. అంతే కాకుండా మల్లి ఒక వారం రోజుల తరువాత జగిత్యాల మండలం గోపాల్ రావు పేట గ్రామంలో ముగ్గురు వ్యక్తులకు చెందిన 10 గొర్రెలను రాత్రి మంద పెట్టిన కాడినుండి దొంగలు ఎత్తుకోని పోయినారు. ఇప్పటి వరకు ఈ గొర్రెల విషయమై ఎలాంటి సమాచారం దోరకలేదని భాదితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమన్ పెల్లికి చెందిన గొర్రెల కాపరులు ఈనెల 5న రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ఒక సారి పోలీసులు వచ్చారని మమ్ములనే సిసి కేమరాలలో చూసుకోమ్మని చెప్పి వెల్లిపోయారని మేము కల్లెడ తిదితర ప్రాంతాలలో సిసి పుటేజిలు తీశామని ఇప్పటికి ఎలాంటి అచూకి లభ్యం కాలేదని పేర్కొన్నారు. ఈ గొర్రెల దొంగతనంతో లక్షలలో నష్ట పోయామని మా గొర్రెల అచూకి తెలుసుకోని అప్పగించాలని పోలీసులను వేడుకోంటున్నారు.

# పట్టణ నడిబొడ్డున ఘోర రోడ్డు ప్రమాదం

## భార్యభర్తలు మృతి..

## అనాధలైన చిన్నారులు ...







కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ నడిబొడ్డున కొత్త బస్టాండ్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భార్యభర్తలు మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన సూర భీమయ్య (43)అనే వ్యక్తి తన భార్య ప్రేమలత (38)తో కలిసి కోరుట్లలో సరుకులు కొనేందుకు వచ్చారు. ఈ క్రమంలో కొత్త బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద తన నెంబర్ టీఎస్ 21సీ 8648 గల ద్విచక్రవాహనంపై రోడ్డు దాటే సమయంలో మెట్‌పల్లి వైపు నుండి జగిత్యాల వైపు వెళ్తున్న నెంబర్ ఆర్‌జే 11 జీబీ 0843లారీ అతి వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో భీమయ్య ద్విచక్రవాహనంతో పాటూ భీయయ్య లారీ కింద ఇరుక్కుపోయి తల చిధ్రమై అక్కడిక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనంపై ఉన్న ప్రేమలత కడుపు ప్రాంతంలో లారీ టైర్ ఎక్కగా తీవ్ర గాయాలపాలైంది. చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి, అక్కడి జగిత్యాలకు ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషయంగా ఉందని, కరీంనగర్ ఆస్పత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలోనే మృతి చెందింది. భార్యభర్తలిద్దరు మృతి చెందగా తిమా మ్మయిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొనగా, ఇద్దరు దంపతులకు ఉన్న ముగ్గురు మగపిల్లలు అనాధలయ్యారు. విషయం తెలిసిన సీఐ ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదతీరును పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## మురికికాల్వ దుర్వాసన సమస్యను తీర్చాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మేయిన్‌రోడ్ ప్రాంతంలో గత 20సంవత్సరాలుగా మురికి కాల్వ ఉండేదని, అట్టి ప్రాంతంలో ఇటీవల కిసాన్ షాపింగ్ మాల్ నిర్మాణం జరుగడంతో మురికి కాల్వలో మూసిపోగా మురికి నీరు రోడ్డుపైకి వచ్చి తీవ్రంగా దుర్వాసన వస్తుందని, అట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డు ప్రజలు కమీషనర్ అభినయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దుర్వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని, మున్సిపల్ అధికారులు చొరువ చూపి సమస్యను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఎండి.హమీద్, మిర్జా ముక్రం బైగ్, తజ్మల్, అషు, సోయబ్, పర్వాన్, సజ్జత్, రఫీ, సమీర్, అద్నాన్, అబ్బు, అసీం తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మేరా లైఫ్-మేరా స్వచ్ఛ శవార్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కోరుట్ల పురపాలక సంఘ పరిధిలో మేరా లైఫ్ -మేరి స్వచ్ఛ శహర్ కార్యక్రమం చేపడుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ అభినయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్యూస్, రియూజ్, రీసైకిల్ సెంటర్‌లను కోరుట్ల పురపాలక సంఘంలో ప్రారంభించామన్నారు. పట్టణంలో ప్రతి పౌరుడు ప్రజలు ఈ నెల 20నుండి వచ్చే నెల 5వ తేది వరకు ఈ ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ నందు పాత వస్తువులు, పుస్తకాలు, చెప్పులు, పాత ఆట బొమ్మలు, పాత దుస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు నిరుపయోగంగా ఉండే వస్తువులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ ప్రవీణ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, ఇంచార్జీ టీఎంసీ సంధ్య, సీవో శివకుమార్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు



## సౌడాలమ్మ ఉత్సవాల్లో జడ్పీటీసీ నాగం కుమార్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సౌడాలమ్మ ఉత్సవాల్లో చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్ పాల్గొన్నారు. ఆరు రోజుల నుండి ఆలయంలో ఉత్సవాలు జరుగుతుండగా చివరిరోజు శనివారం జడ్పీటీసీ కుమార్ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు జడ్పీటీసీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోత్కుపల్లి గణేష్, సభ్యులు అంజయ్య, మోత్కుపల్లి మధు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాలకు దరఖాస్తుల ఆహ్వానం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం జోగాపూర్, మల్యాల గ్రామాల్లో మీసేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చందుర్తి తహసీల్దార్ మహమ్మద్ మజీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ రవకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైనవారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

## వీవోల సమ్మెకు బీజేపీ నాయకుల మద్దతు

చందుర్తి, ప్రభాతవార్త :



గత 15 రోజులుగా తమ డిమాండ్ల సాధన కొరకు నిరవదిక సమ్మె చేస్తున్న వీవోఏలకు బిజెపి నాయకులు శనివారం తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన అనేక పనులు వీవోఏల ద్వారా చేయిస్తూ, వారికి సరైన వేతనం, ఉద్యోగ భద్రత లేకపోవడం చాలా బాధాకరమని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చలేని పక్షంలో వారు చేసే ఏ కార్యక్రమానికైనా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు పెరుక గంగరాజు, చిర్రం తిరుపతి, అంబాల శ్రీకాంత్, వంకాయల కార్తీక్, కూతురు మహేందర్, పెరుక రంజిత్, బొల్లాడి శ్యామ్, కాసారపు ప్రశాంత్ రెడ్డి, అజ్మీరా రవి నాయక్, పూడూరి ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీవోఏల ఖర్చుల కోసం చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

## తెలంగాణ రాష్ట్రంలో గంగపుత్రులకు అన్యాయం

కథలాపూర్, ప్రభాతవార్త



అనాధిగా వస్తున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గంగపుత్రులకే మత్స్యకార సొసైటీల రాష్ట్ర అధ్యక్ష పదవిని కేటాయించిందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంగపుత్రులకు అధ్యక్ష పదవి కేటాయించకపోవడం అన్యాయమని గంగపుత్రుల సంఘ మండలాధ్యక్షుడు కల్లెడ గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గంగపుత్రులకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా గంగపుత్రులు ఏకం కావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న గంగపుత్రులు మేల్కొని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారాం, శేఖర్, గంగాధర్, ప్రమోద్, రాహుల్, తిర్మలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠాపన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని సాయిరాంపుర కాలనీలో గల భక్త ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ సహిత ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రారంభమైంది. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ వైధిక నిర్వాహణలో ఉదయం 8గంటల నుండి విగ్రహాల ఊరేగింపు పుణ్యాహవచనం, గౌరీ, గణపతిపూజ, నవగ్రహ స్వతో భద్రమండల, క్షేత్ర పాలన, యోగిని, వాస్తు, మండల పూజ, స్థాపితా దేవతాహోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భానుమూర్తి శర్మ, ఫణీంద్రశర్మ, సంపత్ కుమారాచార్య, అరుణ్‌శర్మ, సునీల్, ఆలయ కమిటీ సభ్యులు కంచ కుమారస్వామి, విలాసాగర్, రవి, సత్యనారాయణ, రాజు, సునీల్, ప్రశాంత్, శ్రీను, మనోహరచారి, భక్తులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘానికి ప్రొసిడింగ్ అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ ఎమె మ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మండలంలోని అంబారిపేట్ గ్రామంలో మన్నూరు కాపు సంఘానికి మంజూరైన రూ. లక్ష 25వేల ప్రొసిడింగ్ కాఫీని రాష్ట్ర మార్క్‌ఫెడ్‌మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్ సోమ దేవేందర్, సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఎంపీటీసీ వేముల గంగరాజం, రైతు సమితి సభ్యులు చీటి విద్యాసాగర్, మహిళాధ్యక్షురాలు తోట గోదావరి, సింగారపు చిన్నయ్య, మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి బ్యూటీషియన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జడ్పీటీసీ నాగం కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త :



వేసవి బ్యూటీషియన్ శిక్షణ తరగతులను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమాన్ని జడ్పీటీసీ నాగం కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ అందించేందుకు గ్రామాల వారీగా శిబిరాలను ఏర్పాటు చేస్తుందన్నారు. 45 రోజుల పాటు ఈ శిక్షణ అందిస్తుందన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందిస్తారని తెలిపారు. ఆసక్తి గల బాలికలు ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, స్థానిక ఎంపిటిసి పులి రేణుక, బ్యూటీషియన్ టీచర్ అపర్ణ, అంగన్వాడీ ఉపాధ్యాయులు మంజుల, సంధ్య, విజయలక్ష్మి, అనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలి: మట్టిపెల్లి సైదులు

మోతె, మే 20, ప్రభాతవార్త:



అకాల వర్షాలు, ఈదురు గాలులు, రాళ్లవాన వల్ల ఇండ్లు కూలిపోయిన పేదలకు ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మండల పరిదిలోని రాంపురం తండా, బుర్కచర్ల విబాలాపరం, రావిపహాడ్, మామిళ్లగూడెం, హుస్సేనాబాద్, గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, రాళ్లవాన రావడం మూలంగా ఇండ్లు కూలిపోయిన వారికి పక్క ఇల్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం, ఈదురు గాలులు, వడగళ్ల వాన కురవడం మూలంగా బారీ ఈదురు గాలులు రావడం వల్ల పెద్ద పెద్ద వృక్షాలు కూలి ఇళ్ల మీద పడడంతో రాంపురం గ్రామంలో అనేక ఇల్లు నేలమట్టం అయ్యాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఇల్లు కూలిపోవడం వల్ల అనేకమంది నిరాశ్యులయ్యారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాంపురం గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టి ఇల్ల కూలిపోయిన వారికి పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. స్వల్పంగా దెబ్బతిన్న ఇండ్లకు నష్టం అంచనా వేసి వెంటనే నష్టపరిహారం అందించాలని కోరార. ప్రమాదం జరిగి రెండు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు గ్రామాల్ని సందర్శించకపోవడం దురదృష్ణకరమన్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ యాదగిరికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వెలుగు మదు చెగువేరా, శీలం సతీస్‌యాదవ్, ఆయా గ్రామాల బాదితులు కొర్ర మంగితి, ఆంగోత్ పొట్టి, కొర్ర చిలుకమ్మ, బూక్య దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆలేరు జర్నలిస్టుల నిరసన

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళులు, వినతి

ఆలేరు, మే 20, ప్రభాతవార్త:



అవినీతిని వెలికి తీసి ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్న జనం టీవి శంకర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ఆలేరు ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కుర్షిద్ పాషా మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తుగా మారారని ఆరోపించారు. కలానికి సంకెళ్లు వేస్తే ఉద్యమిస్తామన్నారు. శంకర్‌ను బేషరతుగా విడుదల చేయాలన్నారు. ఆలేరులోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమకొండ ఉపేంద్రచారి, ప్రధాన కార్యదర్శి అరె బానుప్రసాద్, కోశాదికారి గుండు మహేందర్, ప్రజాపక్షం సామల సిద్దులు, అరె సాయికుమార్, కొరుటూరి ఉపేందర్, సిరిగిరి స్వామి, మల్లేకల రవికుమార్, సీసా సాయిరాం, చిన్న పత్రికల సంఘం జిల్లా అద్యక్షులు చింతకింది వెంకటేశం, పోతుగంటి సంపత్, చింతకింది కృష్ణ, శ్రవణ్, ఎర్రోజు రాజు, బోడ శ్రీకాంత్, మంచన మల్లేశం, పాకల హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వు పూడిక తీత పనుల ఆకస్మిక తనిఖీ

ఆత్మకూర్ఎస్, మే 20, ప్రభాతవార్త:



మండల పరిదిలోని నసీంపేట గ్రామంలో గ్రామ పంచాయితీ ఉపాది హామీ గౌరవ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిర సుందరీ కిరణ్‌కుమార్ శనివారం నసీంపేట చెర్వు పూడిక తీత పనులన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండలు బాగా ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరక పనిచేయవలసిందిగా కోరడమైనది అదేవిధంగా కొలతల ప్రకారం పని చేయించు కూలీలకు 272 రూపాయలు వచ్చే విధంగా చూయించి పనులు చేయించవలసిందిగా ఆదేశించి పీల్ట్ అసిస్టెంట్ బోడ్డు లింగయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, ఉపాది హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పట్ల ఎంపీపీ సంతాపం

పెన్‌పహాడ్, మే 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోగుల జానయ్య తండ్రి పోగుల లింగయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఎంపీపీ నెమ్మాది బిక్షం మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ లింగయ్య కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, నాయకులు కొండ జానకిరాములు, అనంతుల శ్రీనివాస్, నారాయణ కృష్ణారెడ్డి, ఒగ్గు దేవయ్య, గోవర్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లబ్దిదారులకు కుట్టు మిషన్లు అందజేత

ఆలేరు, మే 20, ప్రభాతవార్త:



2018/19 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆలేఏరు మండలంలోని ఇద్దరు లబ్దిదారులకు రూ.50,000 లా విలువ చేసే రెండు ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అందజేశారు. శనివారం ఆలేరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపికైన పంగ సరిత చెవుల స్వరూప లకు ఎంబ్రాయిడరీ కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా గుండాల, రాజపేట, మండలాలకు చెందిన లబ్దిదారులకు రుణాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌రావు, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, ఆయా మండలాలకు సంబంధించిన సర్పంచులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: తహసీల్దార్ పుష్ప

ఆత్మకూర్ఎస్, మే 20, ప్రభాతవార్త:

గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్య పనులు చేపట్టాలని తహసీల్దార్ పుష్ప తెలిపారు. పరిశుద్ధ పనుల పరిశీలన కార్యక్రమంలో బాగంగా శనివారం మండల పరిధిలోని నిమ్మికల్ గ్రామాల్లో వీదిలను పరిశీలించార. శుభ్రం చేయడం వీదిలో చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని వచ్చే వర్షాకాలంలో అండర్ రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన వీఆర్ఏలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విఆర్ఏలను రెగ్యులరైజ్ చేయటం,వారిని వివిధ ప్రభుత్వ విభాగాల్లో సర్దుబాటు చేయడం గురించి రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం పట్ల జగిత్యాల నియోజకవర్గ విఆర్ఏలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంత ఆలస్యం అయినా ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యోగుల పక్షాన ఉంటారని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తెలంగాణలో అమలు చేస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ,మౌలిక వసతుల కల్పన చేస్తున్నారని పార్కు వైకుంఠదామం, కంపోస్టు షెడ్డు ఇల్లా అనేక కార్యక్రమాలు గ్రామాల్లో అమలు చేస్తున్నారని అన్నారు.ప్రతి గ్రామానికి అభివృద్ధి,సంక్షేమంలో కోట్లలో నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో విద్య వ్యవస్థ అణ చివేతకు గురైంది అని,నేడు ప్రభుత్వ పాఠ శాలలో, గురుకుల పాఠ శాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెవెన్యూ అసోసి యేషన్ అధ్యక్షులు వకీల్, జగిత్యాల మండల విఆర్ఏల అధ్యక్షులు శంకర్, మంచాల మహేష్, సుధా కర్, వెంకట్ రాజం, గంగ నర్సయ్య, రజాక్, గంగాధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలులతో చెట్టు కూలిపోగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియం వద్ద ఈదురు గాలులకు చెట్టు కింద పడిపోగా వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ స్పందించారు.వివేకనంద మిని స్టేడియం వద్ద ఈదురు గాలులకు చెట్టు కింద పడిపోగా రాక పోకలకు ఇబ్బంది ఏర్పడగా వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని పరిశీలించి సిబ్బందితో పడిపోయిన చెట్టును తొలగించారు.వీరి వెంట కౌన్సిలర్ చుక్క నవీన్,డిఈ రాజేశ్వర్,సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పోస్ట్ ఆఫీస్ పొదుపు పై మహిళల్లో పెరుగుతున్న అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి పోస్ట్ ఆఫీస్ పరిధిలో ఉన్న మడక, కనగర్తి,



పందిళ్ళ, కొమిర, శానగొండ, ఇందుర్తి, గుంపుల అలాగే జమ్మికుంట సబ్ డివిజన్ నందు గల కాల్వ శ్రీరాంపూర్, వావిలాల, జమ్మికుంట, ఉప్పల్, కమలాకర్, వీణవంక, ఊటూరు తదితర గ్రామాల్లో అలాగే వాటి పరిసర గ్రామాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికేట్ అనే స్కీంకు మహిళల్లో మంచి ఆదరణ లభిస్తుందని జమ్మికుంట సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీం ద్వారా కనీసం 1000 రూపాయల నుండి రెండు లక్షల వరకు జమ చేసుకోవడానికి కేవలం మహిళలకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. ఈ యొక్క అవకాశం ఈనెల 31 వరకు అన్ని పోస్ట్ ఆఫీసులలో ప్రత్యేక కౌంటర్లు ఓపెన్ చేయడానికి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని నరేష్ అరికాల తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన ఎస్ లావణ్యకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60 వేల చెక్కును జి.సుగుణకి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 వేల రూపాయల చెక్కును జగి త్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి,సమిండ్ల శ్రీనివాస్,కౌన్సిలర్‌లు తోట మల్లికార్జున్,క్యాదాసు నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల,ప్రభాతవార్త :



స్థానిక 11వ వార్డు హెచ్‌పి బిడి కంపెనీ యందు ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్,రెస్యూ,రిసైక్ల్) సెంటర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్ ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మా ఇండ్లలో పనికిరాని దుస్తులు,వస్తువులు,ప్లాస్టిక్ స్కాప్ మొదలగునవి ఇట్టి ఆర్ఆర్ఆర్ సెంటర్ల యందు అందజేసిన తిరిగి రెడ్యుస్ రెస్యూ రిసైక్ల్ చేసే విధంగా చర్యలు చేపట్టబడునని,ఇట్టి సెంటర్లను పట్టణంలో వార్డుల ముఖ్య కూడలీల యందు ఏర్పాటు చేయడం జరుగునని కావున పట్టణ ప్రజలు అందరు మీ ఇండ్లలోని పనికి వస్తువులు,దుస్తులు బయట పారవేయకుండా ఆర్ఆర్ఆర్ సెంటర్ల యందు అందజేయాలని,పట్టణంను పరిశుభ్రంగా ఉంచాలని కోరినారు.

## రూ.2.50 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 28వ వార్డుకి చెందిన నదీమ్ ఖాన్ మెదడు సంబంధిత



వ్యాధితో భాదపడుతూ ఉండగా స్థానిక కౌన్సిలర్ మేక పద్మ పవన్ విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్వోసి నదీమ్‌కు శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే నదీం,వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్,జుంబర్తి రాజ్‌కుమార్,నాయకులు కూతురు శేఖర్,శ్రీరామ్ బిక్షపతి, ఏనుగుల రాజు,చందాపృథ్వి,వంశీబాబు,గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు గట్టు రాజును పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని 32 వార్డుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల గట్టురాజును ప్రత్యర్థులు గాయపరచగా పరామర్శించిన శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట స్థానిక కౌన్సిలర్ కోరేగంగ మల్లు కౌన్సిలర్ల కూతురు రాజేష్,కూతురు పద్మ(శేఖర్),పట్టణ ఉపాధ్యాక్షులు వొళ్లం మల్లేషం,నాయకులు పుల్ల మల్లయ్య,సాయిల మురళి,మహేష్,సుధాకర్,కూకటి మల్లయ్య,తదితరులు ఉన్నారు.

## కార్తికేయ ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

### -- అడ్మిషన్లు పొందుటకు చివరి తేది 10 జూన్ 2023

జమ్మికుంట, ప్రభాత వార్త:



కార్తికేయ ఐటిఐ లో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని అడ్మిషన్లు పొందుటకు 10 జూన్ 2023 చివరి తేది అని కార్తికేయ ఐటిఐ చైర్మన్ ఎల్. శరత్ కుమార్ తెలిపారు. జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత టెన్త్ పాస్ అయిన విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, పిజీ పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థులకు బిసిఐటి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదిత సంస్థ కార్తికేయ ప్రైవేట్ ఐటిఐ మన జమ్మికుంటలో ప్రారంభిస్తున్నామని సంస్థ చైర్మన్ శరత్ కుమార్ తెలిపారు. కార్తికేయ ఐటిఐలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, హెల్త్ అండ్ శానిటరీ ఇన్స్పెక్టర్, స్మార్ట్ ఫోన్ టెక్నిషియన్ కోర్సులు నిర్వహిస్తున్నామని ఇట్టి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ట్రాన్స్కొ, జెన్‌కో టెలికాం సింగరేణి ఆర్టిసి బెల్ రిలయన్స్ ఆర్‌బిఐ హస్పటల్స్ మున్సిపల్ కార్పొరేషన్ మొబైల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. అడ్మిషన్లకు కావాల్సిన సర్టిఫికేట్స్ ఎస్ఎస్‌సి మెమో, టిసి, అన్ని బోనఫైడ్ మొదలగు వాటితో కార్తికేయ ప్రైవేట్ ఐటిఐ పాత గ్రీన్ మార్కెట్ రోడ్ ఆఫీస్‌లో సంప్రదించగలరని తెలిపారు. పూర్తి వివరాలకై 9866744705 నంబర్ కి ఫోన్ చేసి సంప్రదించగలరని ఆయన సూచించారు.

## సిఎం కప్ విజేతలకు అభినందనలు

జగిత్యాల,ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ బడుతున్న సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా జగిత్యాల మండల స్థాయిలో నిర్వ హించ బడ్డ కబడ్డీ పోటీ లలో పొలాస స్కూల్ జట్టు ద్వితీయ స్థానాన్ని గెలుచు కుంది. అదే విధంగా పొలాస గ్రామానికి చెందిన పడాల యశ్వంత్ 400 మీటర్ల పరుగు పందెంలో,100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానాలను పొందారు.ఈ క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలలో సైతం పాల్గొంటారు.జగిత్యాల అదనపు కలెక్టర్ మంద మకరంద్ చేతుల మీదుగా క్రీడాకారులు బహుమతులను అందుకున్నారు. గెలిచిన క్రీడాకారులను పిఈటీ దయాకర్,ప్రధానోపాధ్యాయులు నరేంధర్‌లు అభినందించారు.బహుమతి ప్రధానోత్సవంలో ఎంఈవో గాయత్రి,ఎంపిడివో రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా సలహదారునిగా రాజ్‌కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:

జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం కరీంనగర్ జిల్లా సలహాదారుడిగా చొప్పదండి పట్టణానికి చెందిన గాజుల నాగరాజును నియమిస్తూ జాతీయ అద్యక్షులు అవ్వారు మల్లికార్జున్ రాష్ట్ర అద్యక్షులు మాడ రాజ ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా గాజుల రాజ్‌కుమార్‌మాట్లాడుతూ సంఘ నియమ నిబంధనలకు లోబడి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



మెటుపల్లి వార్త

# నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుంది

### -- పియు మేనేజర్ మహేందర్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



నవధాన్యాల సాగుతో భూమిలో భూసారం పెరుగుతుందని పియు మేనేజర్ మహేందర్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్‌బి సిఐ కేశవపూర్ నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎం ప్రాజెక్ట్ పునరుత్పాదిక వ్యవసాయం భాగంగా నాగంపేట గ్రామంలో నవధాన్యాలను బిసిఐ రైతు చేనులో వేపియడం జరిగింది. రైతులు అధికంగా రసాయనాలు వేయడం వల్ల భూమి సారవంతం తగ్గిపోతుందని, అధిక రసాయనాల వల్ల వాతావరణానికి భూమికి, మనుషులకు, జంతువులకు అన్నింటికి హాని కలుగుతుందన్నారు. అధిక రసాయనాలు స్ప్రే చేయడం వల్ల భూమి పైన పడి భూమి క్షీణించిపోతుందని అందువల్ల ఈ నవధాన్యాలు వేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. భూమిలో సేంద్రియ కర్బనం అధికంగా పెరుగుతుంది. భూమి చౌడు లేవకుండా ఉపయోగపడుతుంది. మొక్కకు కావాల్సిన 17 రకాల పోషకాలు ఈ నవధాన్యాల వల్ల మొక్కకు అందించడం జరుగు తుందని, భూమి సారవంతం అవు తుందని, భూమిలో నత్రజని శాతం పెరుగుతుందని, దీని వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందుతామని బిసిఐ రైతులందరూ పశువుల ఎరువు చెరువుల మట్టి వేసుకోవాలని తెలిపారు. పియు మేనేజర్ మహేందర్ రెడ్డి, ఆర్గనైజర్ మల్లేశం, బిసిఐ క్షేత్ర సహాయకుడు రావుల రాకేష్ మాట్లాడుతూ.... రైతులకు అవగాహన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముంజల రామ్మూర్తి, రంజీత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

### -- జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించాలని జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ అన్నారు. శనివారం ఆబాది జమ్మికుంట క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి, జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాప్ డీలర్లతో విత్తన ప్రధాన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ , జమ్మికుంట వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..... డీలర్లు విత్తనాలకు సంబంధించిన వివిధ రకాల సూచనలు, నిబంధనలు వివరించారు. వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఏఈవో లక్ష్మణ్, మడిపల్లి ఏఈవో రాంప్రసాద్, మండల హార్టికల్చర్ అధికారి ఐలయ్య, ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లింగమూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం తహశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ కె. రమేష్ కు ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయ విలేఖరి సామ లింగమూర్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వానికి అలాగే ప్రజలకు వారధిగా నిలుస్తూ జర్నలిస్ట్ పాత్రకు వన్నెతెచ్చిన లింగమూర్తి కుటుంబానికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఆర్థిక సాయం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో లింగమూర్తి పాత్ర కీలకమని ప్రతి రోజు మండలంలోని సమస్యలను బలంగా వినిపిస్తూ ప్రజలతో మమేకమై అందరితో ఆప్యాయంగా ఉండేవారాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, తీర్థాల రాజారం, పుల్లపు కొమురయ్య, చంద్రయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సాంబయ్యపల్లిలో విద్యుత్ షాట్ సర్క్యూట్ మొక్కజొన్న దగ్ధం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాంబయ్యపల్లి గ్రామంలో లింగంపల్లి మల్లయ్య అనే రైతు రెండు ఎకరాల మొక్కజొన్న పంట విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది. సుమారు రెండు లక్షలకు పైగా పంట నష్టం జరిగిందని రైతు కన్నీటి పర్యంతం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ ఎంపిటిసి తోట కోటేష్‌లు రైతును ఓదార్చి రైతను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరు వేరు వేరుగా రైతును కలిసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డు, 21వ వార్డులలో డ్రైనేజీలు, రోడ్డుకు ఇరువైపులా పరిశుభ్రం బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. అన్ని వార్డులు పచ్చదనం, పరిశుభ్రతతో కలకలలాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు మారెపల్లి బిక్షపతి, గాజుల భాస్కర్, మేనేజర్ భూపాల్ రెడ్డి, డిఈ ప్రభాకర్, సిబ్బంది సదానందం, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు కలిసికట్టుగా ఉండి హక్కులను సాధించుకోవాలి

### -పద్మశాలి జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పద్మశాలీలు కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏది లేదని అందరం కలసికట్టుగా ఉండి హక్కులను సాధించుకోవాలని పద్మశాలి జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ తెలిపారు. శనివారం పద్మశాలి జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో, ఇబ్రహీంపట్నం మండలంలో పద్మశాలి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులబాంధవులైన మెట్‌పల్లి ఎంఆర్ఓ నడిమెట్ల సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఎంఆర్ఓ కుందారపు మహేశ్వర్‌లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మశాలి జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో పద్మశాలీలు అత్యధిక శాతం ఉన్నారాని ఫ్రభుత్వం పద్మశాలీల పట్ల ఉదాసీదాగా వ్యవహరిస్తుందని పద్మశాలీలకు రావాల్సిన హక్కుల గురించి కలిసి కట్టుగా సాధించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘ సహాయ కార్యదర్శి రాపెల్లి సురేష్, ఇబ్రహీంపట్నం మండల సంఘ అధ్యక్షుడు చాట్ల గణేష్, మెట్‌పల్లి పద్మశాలి ప్రచార కార్యదర్శి చిలివేరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను, ఆడపిల్లలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు

### - సినియర్ సివిల్ జడ్జీ కె. వెంకటేశం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గల డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో ఎంపిపి చిలుక రవీందర్ అధ్యక్షతన అంగన్‌వాడి టీచర్లకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆద్వర్యంలో అవగాహాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సినియర్ సివిల్ జడ్జీ కె. వెంకటేశం ముఖ్య అథితిగా పాల్గొని గృహహింస చట్టం, లైంగిక నిరోదక చట్టం, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఎంపిపి చిలుక రవీందర్ మహిళలకు ఆడపిల్లలకు ఏదైనా ఆపద ఉంటే న్యాయ సేవా అధికార సంస్థను కాని, 1098 ఉచిత నెంబర్‌ను కాని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ కస్తూరి, చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, జిల్లా కౌన్సిల్ పి. భూమేష్, న్యాయవాది మహేష్, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'జన ఆరోగ్య' కమిటి అధ్యక్షుడిగా సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండల 'జన ఆరోగ్య' సమితి అధ్యక్షుడిగా మెట్‌పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి శనివారం నియమకమయ్యారు. మండలంలోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కే ంద్రం, అని ్న ఆరోగ్య ఉప కేంద్రాల అభివృద్ధికి గాను ప్రభుత్వం జన ఆరోగ్య సమితి అనే కమిటిలను ఏర్పాటు చేయడమైనది. ఇందులో భాగంగా చైర్మెన్‌గా ఎంపిపి సాయిరెడ్డి, కో చైర్మెన్‌గా డా.పి.శ్రీధర్, సెక్రటరిగా డా.ఎ.అంజిత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ, డా.నిషిత ప్రభావతి, సర్పంచ్‌లు మేకల అర్చన, చౌట్‌పల్లి లావణ్య, బద్దం సుగుణ, బద్దం శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి బోగ వందన, టి.మాధవి, ప్రశాంత్, స్పెషల్ ఇన్వైట్‌గా నల్ల గంగు, తదితరులు ఎంపికయ్యారు. ఈ కమిటి రెండు సంవత్సరాలు కొనసాగుతుందని, కమిటి ఉద్దేశ్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాల అభివృద్ధి, అన్ని రకాల ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని పిహెచ్‌సి ఆరోగ్య అధికారి అంజిత్‌రెడ్డి తెలిపారు.

# కరెంటోళ్లు.. కనికరించరా..!

**-పొలంలో కూలిన కరెంట్ స్తంభం,ట్రాన్స్‌ఫార్మర్**

**-ఇరువై రోజులైనా ఆటువైపు కన్నెత్తి చూడని అధికారులు**

**-మరమ్మతులు చేయాలని వేడుకుంటున్న రైతులు**

**-దుక్కిదున్నే సమయమైనా పట్టించుకోని అధికారులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

కేంద్రం సమీపంలో గల పంట పొలాల్లో కూలిన స్తంభం,ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో పంటల సాగు చేసేదేలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ శివారులోని వరి ధాన్యం కొనుగోలు ఆరోపించారు. వ్యవసా యానికి పూర్తి సహకారం అందిస్తామంటున్న సెస్ అధికారులు, ఇరువై రోజులుగా కూలిన కరెంట్ స్తంభం, ట్రాన్స్ ఫార్మర్‌ను మరమ్మతులు చేసేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని రైతు బండ సత్తయ్య ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అతని పొలంతో పాటుగా మిగితా వారి పొలాలకు సైతం కరెంట్ సరఫరా నిలిచిపోయిందనీ, మరి కొద్ది





ఇరువై రోజుల క్రితం కూలిన కరెంట్ స్తంభం,ట్రాన్స్ ఫార్మర్‌లకు మరమ్మతులు చేసేందుకు కరెంటోల్లు కనికరించడం లేదు. పలుమార్లు కరెంట్ అధికారులను వేడుకున్న అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దుక్కి దున్నే సమయం దగ్గర పడ్డా, పొలంలోనే కరెంట్ కరెంట్ స్తంభం,ట్రాన్స్ ఫార్మర్‌లు మరమ్మతులకు నోచుకోవడం లేదు. కొద్ది రోజుల క్రితం ఈదురు గాలులకు కూలిపోయిన కరెంట్ స్తంభం, ట్రాన్స్ ఫార్మర్‌లకు మరమ్మ తులు చేసి, వ్యవసాయానికి కరెంట్ ఇవ్వాలని బాధిత రైతులు అధికారులను వేడుకున్న పట్టించుకోవడం లేదని రోజుల్లోనే ఖరీఫ్ సాగు చేసేందుకు పనులు ప్రారంభించలేమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి, వెంటనే మరమ్మతులు చేయాలని లేనిపక్షంలో సెస్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని రైతులు హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



వీఆర్ఏలను క్రమబద్ధీకరణ చేస్తున్నట్లు మంత్రి వర్గ సమావేశంలో ప్రకటించడంతో తంగళపల్లి మండల వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు శనివారం రోజు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణం పట్ల వీఆర్ఏల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు వీఆర్ఏల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిలివేరి ప్రవీణ్ కుమార్, రాధా శంకర్, కోడూరు ఆంజనేయులు, మేకల భిక్షపతి, దేవరాజ్, చంద్రకళ, సరిత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డకు పుస్తె, మట్టెలు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలం లోని ఇందిరమ్మ కాలనీలో గాజుల జ్యోతి-యాదగిరిల కూతురు వివాహానికి లగిశెట్టి శ్రీనివాస్ శనివారం పుస్తె, మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద యువతి వివాహానికి సాయం అందించిన లగిశెట్టి శ్రీనివాస్‌కు వధువు కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చోటు, ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చందుర్తి ఎస్ఐకి ప్రశంస పత్రం

చందుర్తి, ప్రభాతవార్త :





విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్‌కు రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంకితభావంతో విధులు నిర్వహించగా జిల్లా పోలీసు నేర సమీక్షా సమావేశంలో ఎస్ఐ రమేష్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐని చందుర్తి పోలీసు సిబ్బంది అభినందించారు.

## ఘనంగా సీతారామచంద్రుల కళ్యాణం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తుల సహకారంతో కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, నాయకులు నగేష్, లింగాల మల్లయ్య, మార్త సత్తయ్య, ఎడ్ల కిషన్, వెంకటేశం, పిట్టల భూమేష్ తదితరులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.





## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**-మండల వ్యవసాయ అధికారి రజిత**

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండల కేంద్రంలో వానా కాలం సీజన్‌కు సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి రజిత విత్తన డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని డీలర్లందరికి శనివారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందుల విక్రయాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే సదరు డీలర్‌లు విక్రయించేటప్పుడు విత్తన రశీదును రైతులకు అందించాలన్నారు. అంతేకాకుండా విత్తన నిల్వలకు సంబంధించిన స్టాక్‌బోర్డును తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ టి.మాధవి, ఎస్ఐ తోట తిరుపతి, గిరిదవర్ రవి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళల ఓటరు గుర్తింపు కార్డులను రద్దు పరచాలి

**-కరీంనగర్ జిల్లా సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం పద్మ**

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

వివాహిత మహిళల ఓటరు గుర్తింపు కార్డులను రద్దు పరచాలని కరీంనగర్ జిల్లా సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం పద్మ మండల తహసీల్దార్‌ను కోరారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో బీఎల్ఓలు నాలుగు రోజులుగా శ్రమించి గ్రామంలోని ఓటరు లిస్ట్ జాబితాను సిద్ధం చేశారని, తమ గ్రామంలో సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నారని, అందులో వివాహిత మహిళా ఓటర్లు(42), మరణించిన వారు(12) మంది ఉన్నారని తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఓటరు జాబితా నుండి మరణించిన, వివాహిత మహిళల ఓటరు గుర్తింపు కార్డులను రద్దు పరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## వడదెబ్బనా...అనారోగ్యమా?

**- రామన్నపేటలో విద్యార్థి మృతి**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శనివారం తెల్లవారుజామున దుమ్ము అక్షర పూలే(17) అనే విద్యార్థిని మృతిచెందింది. అక్షర పూలే ఇటీవలే ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. పూలే కొంత అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తల్లి శ్యామలతో శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంట్లో రేకుల షెడ్డులో ఉండగా వడదెబ్బ తాకినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా అక్షర పూలే ఫిట్స్‌తో మృతిచెందినట్లు మరికొందరు తెలిపారు. వడదెబ్బతో మృతిచెందినట్లు గ్రామంలో ప్రచారం జరగగా అధికారులు శవాన్ని పోస్టుమార్టంకు తరలించాలని కోరగా కుటుంబ సభ్యులు పోస్టుమార్టంకు తరలించకుండా అక్షర పూలే అంత్యక్రియలు నిర్వహించారు. ఏదేమైనా అక్షర పూలే మృతి అనారోగ్యమా లేక వడదెబ్బనా అనే సందిగ్ధం నెలకొంది.

# 2000వేల రూపాయల నోట్ రద్దుతో ఉన్నోళ్లకు తిప్పల... మాకేం తిప్పల

**- ఓట్లకోసం వచ్చేటోళ్లకు మరింత తిప్పల**

**- హుజురాబాద్ డివిజన్‌లో ఒక్కరోజులోనే 50లక్షల 2వేల నోట్లు బ్యాంకులకు రాక**

**జమ్మికుంట, ప్రభాతవార్త:** చిన్నోని నెత్తి.. పెద్దోడు కొడుతే.. పెద్దడినెత్తి.. పెరుమా ండ్ల కొట్టారని సామెత.. 2016లో అప్పుడు 500, 1000 నోటు రద్దు చేసినప్పుడు కేం ద్రప్రభుత్వం ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంది. ఆ వెంటనే నగదు క్యాష్ చలామణి కోసం 3లక్షల కోట్ల పైచిలుకు 2వేల రూపాయల నోట్లను రెండు సంవత్సరాల కాలంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ముద్రించి నగదు క్యాష్ కొరతను కొంత మేర తీర్చగలిగింది. ఇప్పుడు ఒక్కసారిగా శుక్రవారం సాయంత్రం ఆర్‌బిఐ 2వేల నోట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో ఒక్కసారిగా సంపన్న వర్గాలు, బ్లాక్ మనీ ఉన్నవారు, రాజకీయ పార్టీల నేతలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. 2018నుండి ఆర్‌బిఐ 2వేల రూపాయల నోటును ముద్రించడమే నిలిపివేసింది. దీనితో 70శాతం 2000రూపాయల నోట్లు రాజకీయ పార్టీల నేతల, బడావ్యాపారుల వద్ద రెండోవకంటికి కనబడకుండా నేల మాలిగలలోకి వెళ్లిపోయాయి. మిగతా 30శాతం 2వేల నోట్లు చిత్రపరిశ్రమ, క్రికెట్, సాఫ్ట్‌వేర్ రంగ సంస్థలు, మల్టీనేషనల్ కంపెనీల చేతులలోకి వెళ్లిపోయాయి. మహా అయితే అడపదడప ఒక్కశాతం రెండువేల రూపాయల నోట్లు పేద, మద్య తరగతి వర్గాల్లో అవసరాల నిమిత్తం చలామణి అవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలోని అధిక సంఖ్యాక ప్రజలు రెండు వేల రూపాయల నోటు చూడక రెండు-మూడు సంవత్సరాలు అవుతుంది. అలాంటిది ఒక్కసారిగా పెద్దనోటు రద్దు అనడంతో శనివారం హుజురాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట, హుజురాబాద్, కమాలాపూర్, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాలలో ఉన్న ప్రభుత్వరంగ బ్యాంకులైన పలు బ్యాంకులకు సుమారు 42లక్షల రెండు వేల రూపాయల నోట్లు బ్యాంకులకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద , మద్య తరగతి కుటుంబాల వారు అపదకో.. సంపదకో.. అక్కరకు వస్తాయని అడపదడప ఒకటి రెండు, మూడు నోట్లను దాచిపెట్టుకున్నారు. ఒక్కసారిగా టివీలలో, పత్రికలలో రెండువేల రూపాయల నోట్లు రద్దు ప్రసారం జరుగుతుండడంతో పేద, మద్య తరగతి వారు బ్యాంకులలో వారికి ఉన్న



ఖాతాలు కల్గి ఉన్న బ్యాంకుల వద్దకువచ్చి పాపిజిట్లు చేసుకున్నారు. మరికొందరు కిరణాషాపులు, బట్టల దుకాణాలు, ఎరువుల దుకణాలకు చేరుకుని వారి అవసరం ఉన్న మేరకు కొనుగోలు చేసారు. వ్యాపార కేంద్రాలైన జమ్మికుంట, హుజరరాబాద్ పట్టణాలలో 25లక్షల రూపాయల మేర 2000రూపాయల నోట్లు బ్యాంకులకు వచ్చాయని బ్యాంక్ మేనేజర్లు, క్యాషియర్లు ప్రభాతవార్తకు తెలిపారు. పెద్ద పెద్ద బట్టల దుకణాలకు 10వేల నుండి 25వేల రూపాయల వరకు రెండు వేల రూపాయల నోట్లు వచ్చినట్లు వ్యాపారులు తెలిపారు. బ్యాంకులకు వచ్చిన గ్రామీణ ప్రజలను ప్రభాతవార్త ప్రశ్నించగా ఉన్నోళ్లకు తిప్పల.. ? మాకేం తిప్పల, రోగానికో, నొప్పికో దవాఖానలకు అవసరముంటాయని ఇంట్లో పత్తి అమ్మినప్పుడు పైసలు రాగ దాశిపెట్టుకున్నట్లు వారు తెలిపారు సోమవారం నుండి బ్యాంకులకు రెండు వేల నోటు ఎక్కువగా వచ్చే అవకావం ఉందని బ్యాంకు మేనేజర్లు వాపోయారు. మంగళవారం 23వ తేది నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు 88రోజుల పాటు రోజుకు 20వేల రూపాయల చొప్పన నోట్లు మార్చుకునే అవకాశం ఉంటుందని బ్యాంకు అధికారులు తెలిపారు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంట, హుజురాబాద్‌లలో రెండు వేల రూపాయల నోట్ల తాకిడి జోరుగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# పెద్ద నోట్ల రద్దు సామాన్యుడికి ఊరటనిచ్చే అంశమే

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పెద్ద నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. రూ.2వేల నోట్లను చెలామణి నుంచి వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చింది. అంటే సెప్టెంబర్ 30 తర్వాత రెండు వేల నోటు ఇక చెల్లని కాగితంతో సమానమే. రద్దు అని చెప్పకపోయినా, ఇక రూ.2వేల నోటు రద్దయినట్టేనన్న మాట గతంలో పెద్ద నోట్ల రద్దుతో(రూ.1000, రూ.500 రద్దు) జనం అనేక అవస్థలు పడ్డారు. గంటల తరబడి బ్యాంకుల ముందు క్యూ కట్టాల్సి వచ్చింది. ఆర్థిక రంగంపైనా చాలా ప్రభావం చూపింది. పెద్ద నోట్ల రద్దు సత్ఫలితాలను ఇచ్చిందని, మొదట్లో చెప్పినా, నష్టం కలిగించిందని, జీడీపీపై ప్రభావం చూపిందని స్వయంగా ఆర్థికవేత్తలే చెప్పారు. రూ.2వేల నోట్లను చెలామణి నుంచి వెనక్కి తీసుకుంటున్నట్లు ఆర్బీఐ శుక్రవారం ప్రకటించినా, వాస్తవానికి ఈ నోట్ల ముద్రణను 2018-19 ఆర్థిక సంవత్సరంలోనే నిలిపివేసింది. నాటి నుంచే మార్కెట్‌లో ఈ నోట్ల చెలామని తగ్గిపోయింది. అంటే సామాన్య జనం వద్ద ఈ నోట్లు లేవు. ఒకవేల ముచ్చటపడి ఆ నోట్లు ఉంచుకున్నా వాటి విలువ వేలల్లోనే ఉంటుంది. అందువల్ల ఈ నిర్ణయం వల్ల సాధారణ ప్రజలపై ఎలాంటి ప్రభావం ఉండదు. దీంతోపాటు షేర్ మార్కెట్‌పై, ఆర్థిక రంగంపై ఎలాంటి ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. రూ.2వేల నోట్ల చెలామణిని నిలపివేస్తూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయం సంపన్నులపై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారు. రాజకీయ రంగంలో ఉన్నవారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నాయకులపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఐటీ లెక్కల్లో చూపకుండా ఎక్కువ నగదును నిల్వ చేసుకునే వారు సాధారణంగా పెద్ద నోట్లనే ఎంచుకుంటారు. అంటే కోట్ల రూపాయల సోమ్మును రూ.2వేల నోట్ల కర్సెనీలో నిల్వ చేసుకునే వారు లెక్కలేనంత మంది ఉంటారు. పెద్ద మొత్తంలో అవసరం వచ్చినప్పుడు, ఎన్నికలు వచ్చినప్పుడు ఖర్చు చేయొచ్చు అనుకుంటారు. ఇప్పుడు అలాంటి వారికి చిక్కుల్లో పడ్డట్లే. బ్యాంక్ ఖాతాల్లో రూ.2వేల నోట్లను ఎంత మొత్తమైనా డిపాజిట్ చేసుకునేందుకు అవకాశం ఉందని ఆర్బీఐ చెప్పింది. అయితే రూ.50 వేలు మొదలు అంతకంటే ఎక్కవ డిపాజిట్ చేయాల్సి వస్తే, పాన్ కార్డ్ కావాల్సిందే. కోట్ల రూపాయలను డిపాజిట్ చేయాల్సి వస్తే అందుకు తగిన లెక్కలు చూపించి, ట్యాక్స్ చెల్లించాల్సిందే. ఇప్పటిదాకా దాచుకున్న డబ్బును ఒకేసారి డిపాజిట్ చేస్తే కచ్చితంగా ఐటీ అధికారుల దృష్టిలో పడతారు. అంటే ఎన్నికల ముందర రాజకీయ నాయకులకు ఇద్ది గట్టి దెబ్బగానే చెప్పాలి. ఇక రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారి వద్ద కూడా పెద్ద మొత్తంలో పెద్ద నోట్లు ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు అలాంటి వారంతా ఆ బ్లాక్ మనీని వైట్‌గా మార్చు కోవాల్సిందే. లేకపోతేపైన చెప్పిన విధంగా చిక్కులు తప్పవు. అలాంటప్పుడు ప్లాట్ల ధరలు, భూముల ధరలు తగ్గే ఉండదు. అయితే రియల్ ఎస్టేట్ రంగం మీద ఈ నిర్ణయం ప్రభావం ఉన్నా, ఆది భూముల ధరలు తగ్గే స్థాయిలో ఉండదు. కానీ, కొంత కాలం పాటు భూముల ధరలు పెరగకుండా స్థిరమైన ధరలు ఉండే అవకాశం ఉంటుంది. ఒక రకంగా అది సామాన్యుడికి ఊరటనిచ్చే అంశమే. ఇక పెద్ద నోట్ల రద్దు సమయంలో ఉగ్రవాదులు, ఇతర అక్రమార్కులు ఆర్థిక మూలాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. వారి కార్యక్రలాపాలు స్తంభించిపోతాయి. ముఖ్యంగా పాకిస్తాన్ ప్రేరిపిత ఉగ్రవాద కార్యకలాపాలపై, అక్రమ డ్రగ్స్ సరఫరా ముఠాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పుడు రెండు వేల నోట్ల నిలిపివేత అలాంటి వారిని మరోసారి గట్టిగా దెబ్బతీసే అవకాశం ఉంది.



**ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ..:** కేంద్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రూ.500 నోటు కూడా రద్దు చేసి నల్లడబ్బును పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ దినోత్సవంపై సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిఎం ఎ.మనోహర్ తన ఛాంబర్‌లో అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. నెల రోజుల పాటు అవగాహన, ప్రచారాలను నిర్వహిస్తూ ఉద్యోగులకు అవగాహన కల్పించాలని, ఎంఓసి సలహా ప్రకారం, ఏరియా స్థాయిలో అమలు చేయడానికి లైఫ్ కార్యకలాపాల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని, జీవితంపై అవగాహన తీసుకు రావడం కోసం గనులు, విభాగాలు, కాలనీలలో సమావేశాలను నిర్వహించాలని, సైకిల్ ర్యాలీలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ వ్యర్థాల సేకరణ, అధీకృత రీసైక్లర్లు, క్విజ్, సెమినార్, వర్క్‌షాపులు నిర్వహించడంపై జిఎం అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, అఫీషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ తదితరులున్నారు.



# సెమ్స్ ఒలింపియాడ్‌లో మానేరు విద్యార్థులకు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్‌లు

**- అభినందించిన పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు**






**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన సెమ్స్ ఒలింపియాడ్ నేషనల్ టాలెంట్ టెస్ట్ 2022 ఫలితాల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సత్తా చాటి జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయిలో పలువురు విద్యార్థులు అద్వితీయంగా రాణించి తొలి 10 ర్యాంక్‌లలో నిలచి ప్రభంజనం సృష్టించారు. 3 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రెండు స్థాయిల్లో నిర్వహించగా 10వ తరగతికి చెంఇన ఎం.సహస్ర 78 మార్కులు, 9వ తరగతికి చెందిన హర్షవర్ధన్ 82 మార్కులు సాధించి ఆల్ ఇండియా నంబర్‌వన్ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా 8వ తరగతికి చెందిన ఎస్.వరుణ్‌కుమార్ 72 మార్కులు, 6వ తరగతికి చెందిన జోహా ఆనామ్ 66 మార్కులు సాధించి రాష్ట్రాస్థాయిలో ఫస్ట్ ర్యాంక్‌లను కైవసం చేసుకున్నారు. పలు తరగుతులలో విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో టాప్ 20 ర్యాంక్‌లలో, రాష్ట్రాస్థాయిలో టాప్ 10 ర్యాంక్‌లలో నిలిచి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్రస్థాయిలో ర్యాంక్‌లను కైవసం చేసుకొన్న విద్యార్థులను శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ సుబ్బరాయుడు అభినందించారు. నెంబర్ వన్ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా జరిగిన ఒలింపియాడ్‌లో మానేరు విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్ స్థానంలో నిలువడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉన్నత స్థానంలో నిలిచిన సమాజసేవకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డిలతోపాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి 80% ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**- అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ అన్నారు. ఈ యాసంగిలో మే 20 వరకు 29169 మంది రైతుల నుండి రూ.375.88కోట్లు విలువగల 1,82,466.62 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 9525 మంది రైతులకు రూ.107.46 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మిగిలున్న ధాన్యం మే 31లోగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి ఆయన తెలిపారు.

## సీతంపేటలో భగీరథ నీరందక ఇబ్బందులు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి మిషన్ భగీరథ పథకం ద్వారా సాగునీరు అందక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్సరాల క్రితం 40వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రస్తుతం ఉన్న జనాభాకు సరిపడా నీరు అందించలేకపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అనుగుణంగా 40వేల లీటర్ల నీటి సామర్థ్యం కంటే ఎక్కువ అందించే కెపాసిటీతో మరో వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.



# అసంఘటిత కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - సీనియర్ సివిల్ జడ్జీ కం సెక్రటరీ ఎం.అర్జున్

## - అసంఘటిత కార్మికులకు లీగల్ లిటరసీ క్యాంప్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో అసంఘటిత కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్ తెలిపారు. శనివారం స్థానిక ఎంబి గార్డెన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్ పాల్గొని అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల హక్కులు, వారి సమస్యలకు చట్టప్రకారంగా ఎలా పరిష్కరించుకోవాలని అనే అంశాలపై అవగాహన కల్పించారు. సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్జున్ మాట్లాడుతూ భవన నిర్మాణ, పారిశుద్ధ్య, డిమెస్టిక్ కార్మికులు, డ్రైవర్లు, వ్యవసాయ కూలీలు, పాడి పరిశ్రమ, మత్స్యకారులు, సానిటరీ పెయింటర్, వెల్డింగ్, చేతి వృత్తుల పని వారు స్వయం ఉపాధి సేవ రంగం పని వారు, ప్రభుత్వ పథకాల అమలు చేసే ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలు, హమాలీలు మొదలగు వివిధ రంగాలలో పని చేసే అసంఘటిత కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరూ లేబర్ శాఖ ధృవీకరణ కార్డు తీసుకోవాలని, తప్పనిసరిగా ఈ శ్రమ్ రిజిస్టర్ కావాలని అన్నారు. అసంఘటిత కార్మికులు తమ పేరు నమోదు చేసుకోవడం వల్ల అనేక సౌకర్యాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి అసంఘటిత కార్మికుడు ఆధార్ కార్డు ద్వారా సమీపంలోని మీ సేవ కేంద్రంలో ఈ శ్రమ్ కింద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆహారం, ఆరోగ్యం పట్ల కార్మికులు జాగ్రత్తలు పాటించాలని, వ్యసనాలకు బానిస కావద్దని, దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలని, మనతో పని చేస్తున్న ఆడవాళ్లతో మర్యాదగా, గౌరవంగా ఉండాలని తెలిపారు. అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లాడారు.

# కరీంనగర్‌లో వీఆర్ఏల సంబరాలు

## - స్వీట్ల పంపిణీ - సీఎం కేసీఆర్‌కి, మంత్రి గంగులకు ధన్యవాదాలు

## - కేసీఆర్ సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో మంత్రి, కలెక్టర్‌కు సన్మానం



**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు స్వర్గధామంగా మారిన తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను సైతం రెగ్యులరైజ్ చేస్తూ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుంది తెలంగాణ, మొన్నటి విద్యుత్ ఉద్యోగులు, నిన్నటి కాంట్రాక్టు లెక్చరర్ల తర్వాత నేడు వీఆర్ఏలను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వీఆర్ఏలు రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్‌ని కరీంనగర్‌లో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం కేసీఆర్ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగ 23000 మందికి, కరీంనగర్ జిల్లాలో 700 మంది లబ్ది పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెఏసీ నలువాల మల్లేశం, చైర్మన్ కిన్నెర కొమురయ్య, జనరల్ సెక్రెటరీ చెట్టి రవి, ట్రెజరర్ పూరెల్ల మధు, కన్వీనర్ నలువాల సాయికిషోర్, కో కన్వీనర్, టెస్రా యూనియన్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పడిగెల రాజ్‌కుమార్, కరీంనగర్ జిల్లా ట్రెస్సా అధ్యక్షులు నల్లా వెంకట్‌రెడ్డి, ట్రెస్సా జనరల్ సెక్రెటరీ విజయ్, కరీంనగర్ అర్బన్, రూరల్ తహసీల్దార్లు సుధాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5న సమ్మె బాట పట్టనున్న రేషన్ డీలర్లు

## ముందస్తుగా తహశీల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేత

## జూన్ 5లోగా సమస్యల పరిష్కారం కాని యెడల నిరవధిక సమ్మె



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర చౌక ధరల దుకాణాల జేఏసి ఆధ్వర్యంలో కమీషనర్‌కు ఇచ్చిన నోటీస్‌ను పురస్కరించుకొని రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వానికి విన్నవించిన విధంగా గౌరవ వేతనంతో బాటు ఇతర సమస్యల పరిష్కరించని యెడల జూన్ 5నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు చిగురుమామిడి మండలంలోని రేషన్ డీలర్లు శనివారం రోజున తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్‌కు తెలుపుతూ సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం విలేకరులతో రేషన్ డీలర్లు మాట్లాడుతూ గత 9సంవత్సరాల క్రితం సీఎం కేసీఆర్ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటిస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని, 2021లో చేసిన సమ్మె ఫలితంగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ మంత్రులతో సబ్ కమిటీ వేసినప్పటికి ఒక్క సమస్య కూడా నేటి వరకు పరిష్కారానికి నోచుకోలేదని, ప్రతి రేషన్ డీలర్‌కు ప్రమాద భీమా 10లక్షలు అందించి, కుటుంబానికి భద్రత కల్పించాలని, రేషన్ సరుకుల దిగుమతి హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్‌లోనే వేబ్రిడ్జీలు ఏర్పాటు చేయాలని, రేషన్ డీలర్లకు శాశ్వత ఆథరైజేషన్ కల్పించాలని, కారుణ్య నియామకాలు 50సంవత్సరాల వయస్సు వరకు పెంచాలని, చనిపోయిన డీలర్ దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని, ఒక ఫండ్ ఏర్పాటు చేసి దాని ద్వారా రేషన్ డీలర్లకు అవసరాన్ని బట్టి రుణం అందించాలని సమ్మె నోటీస్‌లో వారు కోరారు. ఇట్టి న్యాయపరమైన సమస్యలు జూన్ 4లోగా పరిష్కారించని యెడల రేషన్ డీలర్ల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రేషన్ దుకాణములను బంద్ చేసి, నిరవధిక సమ్మె కొనసాగింపుతో బాటు వివిధ రూపాలలో ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టనున్నట్లు చిగురుమామిడి మండల రేషన్ డీలర్లు తెలిపారు. ఇట్టి సమ్మె నోటీస్ అందజేసిన వారిలో తాళ్లపెల్లి భాస్కర్, బెడిగం భద్రయ్య, మట్టెల కొమురయ్య, బోయిని చంద్రయ్య, నల్లా మధుసూదన్‌రెడ్డి, పావయ్య, రాములు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్‌ను రైతులు నమ్మరు

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**పాలకుర్తి, ప్రభాతవార్త:** రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్‌ను రైతులు నమ్మరని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని అన్నారు. మండలంలోని కుక్కలగుడూర్ గ్రామంలో బండల వాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు, లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఏర్పాటు చేసినప్పటికీ రామగుండంకు చుక్క నీరు అందలేదని అన్నారు. ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ మాట్లాడుతూ మభ్య పెడుతున్న కాంగ్రెస్‌ను రైతులు నమ్మరని అన్నారు. రైతు కళ్లల్లో ఆనందం కోసం కెసిఆర్ ప్రభుత్వం ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని కోరుకంటి చందర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఏర్పాటు చేసి ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తుందని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా రైతుల కోసం కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్ల నుంచి అనేక కార్యక్రమాలను చేపడుతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బండల వాగు ప్రాజెక్ట్‌లో గతంలో చుక్కా నీరు ఉండేది కాదని, కెసిఆర్ చొరవతో ఎల్లంపల్లి ప్రాజెక్ట్, కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో జలకళ ఏర్పడిందని చందర్ అన్నారు. జూన్ 2 నుంచి నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బండల వాగు వద్ద ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు. వర్షాలు పడక ముందే మరమ్మత్తు పనులతోపాటు ఇతర పనులను పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంతకు ముందు ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, సర్పంచ్‌లు కొండ్ర చందర్, కోల లత, చింతకింది నర్సమ్మ, మల్లెత్తుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఇంజపురి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, ఫ్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, బిఆర్ఎస్ నాయకులు పొన్నం సాగర్, కుదిరే సతీష్‌తోపాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్ని వర్గాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.శనివారం నాడు జగిత్యాల జిల్లా బిసి సంఘ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి కుల వృత్తుల వారికి కుటుంబానికి లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రకటించగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపి,స్వీట్ తినిపించి,హర్షం వ్యక్తం చేసిన జగిత్యాల బిసి సంఘం నాయకులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి చేస్తున్నారని,రాష్ట్రంలో 7 లక్షల మంది గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేశామని,46 వేల చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా బాగు చేసుకున్నామని గతంలో ఏ ప్రభుత్వం కూడా కులవృత్తుల బాగు కోసం ఆలోచన చేయలేదని అన్నారు.మిషన్ కాకతీయ కాళేశ్వరం ప్రాజెక్టు,చెక్ డ్యాంల నిర్మాణం తదితర కార్యక్రమాల వల్ల గంగపుత్రులకు ఉపాధి దొరికిందని మంచి లాభాలు ఆర్జిస్తున్నారని దేశంలో మంచినీటిలో పెరిగే చేపలు అత్యధికంగా తెలంగాణ నుండి ఉత్పత్తి అవుతున్నాయి.అని తెలంగాణ చేపలకు మంచి డిమాండ్ ఉందని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 1500 మంది నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల చొప్పున ఉచిత కరెంటు అందిస్తున్నామని 25000 మంది బిడి కార్మికులకు బిడి పెన్షన్లు అందిస్తున్నామని ,ఇప్పటి వరకు ఒక్కొక్కరికి 1 లక్ష 60 వేలపైన అందించామని అన్నారు.రాష్ట్రంలో 15 వేల కోట్లతో రైతుబంధు,3000 కోట్లు రైతుభీమా రైతులకు కల్పిస్తున్నామని 90 శాతం రాష్ట్ర నిధులు బిసి వర్గాలకే అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సంపద పెంచి పేదలకు పంచాలని ఉద్దేశ్యంతో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్ని వర్గాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న నాయకులు కెసిఆర్‌అని తెలంగాణ ప్రజలకు అండ గులాబీ జెండా మాత్రమేనని ప్రజలు గమనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల నాగరాజు,నమిండ్ల శ్రీనివాస్, శ్రీమంజరి, తోట మల్లికార్జున్,క్యాదాసు నవీన్,అబ్దుల్ అజీజ్, ముఖేష్, ఖన్నా, వంశీబాబు,ఆడేపు సత్యం,పెండెం గంగాధర్, గంగిపెల్లి శేఖర్,కొలగాని సత్యం, గంగప్రసాద్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట

- దేశంలో రానున్నది కాగ్రెస్ పార్టీ
- కర్ణాటక ఫలితాలే నిదర్శనం
- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**
కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా బలహీన వర్గాలకు చెందిన సిద్ద రామయ్య ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద జిల్లా కురమ యువ చైతన్య సమితి అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ సిద్ధరామయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయంగా కురుమలకు ఎన్నో రకాల అవకాశాలను కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. కురుమలతోపాటు బిసిలకు కాంగ్రెస్ పార్టీ సమన్వయం చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. దానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్‌గౌడ్, పెరుమాండ్ల రవి, కడారి శంకర్, మావురం రాములు, గోల్లె సంపత్, సంబోజి సునిల్, చిలుక సంజీవ్, సత్తు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, నిజానపురం చందు, చుప్ప శ్రీనివాస్, బండారి వినోద్‌కుమార్, భక్తు సంతోష్‌కుమార్, బండారి క్రిష్ణ, నల్లాల అఖిల్, పురం చింటు, గుంటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను వేటాడి చంపడం అప్రజస్వామిక

- హక్కుల కోసం ప్రశ్నిస్తే అణిచివేస్తారా
- పౌర హక్కుల సంఘం నాయకులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
ప్రజాస్వామ్య దేశంలో తమ హక్కుల కోసం పోరాడే ఆదివాసీలను వేటాడి చంపడం అప్రజాస్వామికమని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పౌర హక్కుల సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎన్.నారాయణ రావు, చిలుక శంకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీ గ్రామాలపై కేంద్ర, రాష్ట్ర బలగాల యుద్ధ హెలికాప్టర్లతో బాంబు దాడులు చేయించడం అన్యాయమని, ప్రజల ప్రాథమిక హక్కు ఆదివాసులు జీవించే హక్కులను కేంద్రంలోని, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. సహజ సంపదను కొల్లగొట్టే పెట్టుబడిదారులు, సంపన్నులకు అక్కడి ప్రభుత్వాలు కొమ్ము కాస్తూ ఆదివాసీలపై యుద్ధం ప్రకటించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఆపరేషన్ సమాధాన్, ప్రహార్‌లపై వెంటనే దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి




మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా సంక్రమించిన ఆదివాసుల హక్కులను అక్కడి ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి పౌర హక్కుల సంఘం బహిరంగ సభను అనుమతుల పేరుతో పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. సమావేశంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, టిపిఎఫ్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, సభ్యులు గాండ్ల మల్లేశం, పౌర హక్కుల సంఘం నాయకులు పుల్ల సుచరిత, నార వినోద్, బొడ్డుపల్లి రవి, పోగుల రాజేశం, ఈసి మెంబర్లు లక్ష్మణ్, రాజన్న, మొటపలుకుల వెంకట్, మహేష్, రెడ్డి రాజుల సంపత్, బండారి రాజలింగు తదితరులున్నారు.

## 1 లక్ష 50 వేల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ 16వ వార్డుకి చెందిన తుమ్మనపెల్లి రమేష్ కాలు ఇన్ఫెక్షన్‌తో భాద పడుతూ ఉండగా స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్ ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష 50 వేల రూపాయల ఎల్వోసిని రమేష్‌కు శనివారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.గతంలో సైతం 1 లక్ష 50 వేల ఎల్వోసి అందజేసి మొత్తంగా 3 లక్షల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్,వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్,జుంబర్తి రాజ్‌కుమార్,కూతురు శేఖర్,శ్రీరామ్ బిక్షపతి,ఏనుగుల రాజు,చందా పృథ్వి, వంశీబాబు, గంగాధర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్‌లో అర్షకోట రాజగోపాల్‌రావు తండ్రి చంద్రశేఖర్‌రావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అలాగే జగిత్యాల పట్టణానికి చెందిన అడ్వకేట్ చిలువేరి చంద్రప్రకాష్ భార్య విజయ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పద్మశాలి సంఘం అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్,కౌన్సిలర్‌లు అడువాల జ్యోతి లక్ష్మణ్,క్యాదాసు నవీన్,తదితరులు ఉన్నారు.



## టిబిజికెఎస్‌తోనే సింగరేణి కార్మికులకు అనేక హక్కులు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
గతంలో ఎన్నడూ అమలు కానన్ని హక్కులు సింగరేణిలో గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ ఉన్న కాలంలో అమలయ్యాయని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. వకీలుపల్లి గనికి సంబంధించిన టెక్నీషియన్లు పెద్ద ఎత్తున్న టిబిజికెఎస్ యూనియన్‌లో చేరగా, వారికి ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ శనివారం కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. సిఎం కెసిఆర్, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సహకారంతో సింగరేణి కార్మికులకు టిబిజికెఎస్ అనేక హక్కులను సాధించిందని అన్నారు. టిబిజికెఎస్ చేస్తున్న కృషి చూసి, యూనియన్‌లో అధిక సంఖ్యలో చేరుతున్నారని అన్నారు. రానున్న గుర్తింపు ఎన్నికల్లో మళ్లీ టిబిజికెఎస్‌నే ఆదరించి, కార్మికులు గెలిపించాలని కోరారు. యూనియన్‌లో చేరిన వారిలో సతీష్, మల్లెపల్లి సంపత్, లింగమూర్తి, జగదీష్ ఉన్నారు. కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కర్క శ్రీనివాస్, వకీలుపల్లి ఫిట్ కార్యదర్శి వై.మల్లికార్జున్, నర్సింహా రావు తదితరులున్నారు.

## శ్రీధర్‌బాబు స్వాగత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ముత్తారం, ప్రభాతవార్త.**
ఈ నెల 22న ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కాంగ్రెస్ కర్ణాటక ఇన్‌ఛార్జిగా వ్యవహరించి, కర్ణాకటలో ప్రభుత్వ ఏర్పాటు కోసం అహర్నిషలు కృషి చేసి మంథని నియోజక వర్గానికి వస్తున్నారని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు. కమాన్‌పూర్ మండలం సబ్బితం నుంచి మంథని వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## పంచాయతీ అవినీతి ఆరోపణలపై డిప్యూటి సిఇవో విచారణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతి ఆరోపనలపై జిల్లా పరిషత్ డిప్యూటి సిఇవో గీత శనివారం విచారణ జరిపారు. మండల కేంద్రానికి చెందిన చేరాల పవన్‌గౌడ్ ఇంటి పర్మిషన్‌కై బిల్ కలెక్టర్ ఎస్.మధు రూ.5వేలు తీసుకున్నారని జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. అదే విధంగా పంచాయతీలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ అధికారలకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు బిల్‌కలెక్టర్ మధును డిపివో రవీందర్ సస్పెన్షన్ చేస్తూ ఈనెల 4న ఉత్తర్వులు జారీచేసిన విషయం పాఠకులకు విదితమే. తదనంతరం పంచాయతీలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై డిప్యూటి సిఇవో మండల పరిషత్ కార్యాలయంలో విచారణ జరిపారు. పంచాయతీ సిబ్బంది కార్యదర్శి మజీద్, జూనియర్ అసిస్టెంట్ శిరీష, బిల్‌కలెక్టర్‌లు శ్రీహరి, మధు లను విచారించి వివరాలు నమోదుచేసుకున్నారు. అనంతరం ఫిర్యాదు దారులైన హమీద్, చేరాల పవన్‌గౌడ్ స్టేట్‌మెర్ తీసుకున్నారు. విచారణకు సంబందించిన నివేధికను పైఅధికారులకు నివేధిస్తామని సీఇవో తెలిపారు. విచారణలో ఎంపిడివో శ్రీనివాస్,ఉన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం


**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
విఆర్‌ఏలను రెగ్యులరైస్ చేస్తూ పేస్కేల్ ఇవ్వనున్నట్లు ప్రకటించడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ల చిత్ర పటాలకు శనివారం క్షీరాభిషేకం చేశారు. మండల విఆర్‌ఏ సంఘం జేఏసి అధ్యక్షులు మాండ్ల బాలయ్య ఆధ్వర్యంలో గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కొంకటి సంతోష్, కోకన్వీనర్ నారాని సంజీవ్, సభ్యులు ఎడ్ల స్వామి, కరికె ఎల్లం, బండి సాధన, గూడెం జ్యోతి, శెరిపల్లి భాగ్యమ్మ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజకు న్యాయం చేస్తాం

**- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మద్దు**

**- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని - ప్రభాతవార్త



ఆరుగాల కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవటానికి ప్రభుత్వం కలి ్పంచిన మద్దతుధరను రైతులకు అందించటానికి సహాకార సంఘం ఆధ్వర్యంలో తాము నిరంతరం కృషిచేస్తున్నామని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ మంథని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా మద్దతుధరను అందిస్తున్నా మన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద తూకంలో ఏలాంటి కోతలు లేకుండా చూస్తున్నామని ఆయన అన్నారు. మిల్లర్ల వద్ద నుండి కోతలు పెట్టకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామ న్నారు. ఇటీవల జిల్లాలోని మిల్లర్లు సొసైటీ చైర్మన్లతో జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని 42చొప్పున తూకం వేయాలని తాళి వేరుచేయకుండా అంతా కలిపి కాంటా వేయాలని సూచించారని అదేవిధంగా మంథని మండలంలో శనివారం నుండి తూకం వేయటం జరుగుతుందన్నారు. అంతకు ముందు కొనుగోలు కేంద్రాల్లో 41చొప్పున తూకం వేయటం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద కాంటా అయిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని అక్కడ మళ్లీ ఏలాంటి కటింగ్‌లు ఉండవన్నారు. ప్రతిపక్షపార్టీ నాయకులు రైతులను ఆయోమయానికి గురిచేసేవిధంగా తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు మిల్లర్లు 3 కిలోల కటింగ్ తీసుకోవటం లేదని ఆయన స్పష్టం చేశారు. జడీ ్ప చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు తాము నిరంతరం రైతులకు అండగా ఉండేవిధంగా చూస్తున్నామని ప్రతిరోజు కొన్నుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలను తెలుసుకుంటున్నామని ఆయన అన్నారు. లారీ అసోషియేషన్ ద్వార ఏలాంటి సమస్య తలెత్తకుండా లారీలను కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేలా చూస్తున్నామన్నారు. రైతులు ప్రతిపక్ష నాయకుల మాటలను వినవద్దని ఏలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

**- పెద్దపల్లి ఎమ్మెల్యే**

**దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు అయ్యాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశలో దూసుకుపోతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా 15.3లక్షల రూపాయలతో చేపడుతున్న అంతర్గత రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, మండల మహిళా అధ్యక్షురాలు కలవేన స్వప్న, సర్పంచ్ సత్యం, ఎంపిటిసి కలవేన సాయిక్రిష్ణ, చాట్ల మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, సలేంద్ర రాములు, కుంభం సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కలవేన సతీష్, యూత్ అధ్యక్షుడు కలవేన కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ సమ్మయ్య, సీనియర్ నాయకులు సదయ్య, రాజయ్య, కనకయ్య, శ్రీనివాస్, సుందర్, సతీష , చరణ్, సాయి కుమార్, అజయ్, సుజాత, సరోజన, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్**

**దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని సుభాష్ నగర్‌లోని 28వ వార్డులో జనరల్ ఫండ్ 8.13లక్షలతో నిర్మిస్తున్న సిసి డ్రైనేజీ పనులను వార్డు కౌన్సెలర్ తూముల సుభాష్‌తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను సమగ్రంగా అభివృద్ధి పరచడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేసి సుందరమైన మున్సిపాలిటీగా పెద్దపల్లిని తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్దపీట

**- మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో డిసిఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, దేశంలో మరెక్కడా లేని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన , జడల సురేందర్, కౌన్సెలర్ రమాదేవి శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు కుంభం సంతోష్, సలేంద్ర రాములు, బండి సతీష్, గుండు రంగయ్య, కుక్క కనకరాజు, పల్లె మధు, మనోజ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్‌లు అందజేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన 61,24,100 రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన , జడల సురేందర్, కౌన్సెలర్ రమాదేవి శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు కుంభం సంతోష్, సలేంద్ర రాములు, బండి సతీష్, గుండు రంగయ్య, కుక్క కనకరాజు, పల్లె మధు, మనోజ్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.




## బీడుభూములు లేకుండా పంటలకు సాగునీరు అందించాలి

**- ఈఎన్సీలకు విన్నవించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



నియోజవర్గంలోని తూర్పుడివిజన్ ప్రాంతంలోని చెరువులకు మరమ్మతు_లు చేయించి పంట భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఈఎన్సీలకు మంథని బిఆర్ఎస్ ఇంఛార్జీ జడ్పిచైర్మన్ పుట్ట మధు విన్నవించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలో ఈఎన్సీలు మురళీధర్‌రావు, వెంకటేశ్వర్లను కలసి పంటలసాగుకు సాగునీరు అందించేవిధంగా చూడాలన్నారు. కాటారంమండలంలోని గూడురు, బస్వాపూర్, వీరాపుర్,ఒడిపిలవంచ చెరువుల మరమ్మత్తులు చేయించి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చెరువులకు మరమ్మత్తులు పూర్తి చేస్తే అనేక ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన మంథని నియోజకవర్గంలో బీడుభూములకు పూర్తిస్తాయిలో సాగునీరుఅందించి సాగులోనికి తీసుకవచ్చి సస్యశ్యామలం చేయాలని దీనికోసం అవసరమైన విధంగా సహాకారం అందించాలన్నారు.

## కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల కమీషన్ ఎదుట ధర్నా

**- నాయకుల అరెస్టు బోల్లారం స్టేషన్‌కు తరలింపు**

మంథని - ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో నిర్లక్ష ్యం వహిస్తూ తరుగుపేరుతో రైతులను దోపిడీకి గురిచేస్తున్నారని ఆదోపిస్తూ శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషన్ కార్యాయలం వద్ద కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో ధర్నా చేయగా పోలీసులు రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జాతీయ వైస్ చైర్మన్ కొదండరెడ్డి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ ముసు ్కల సురేందర్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులకు అరెస్టు చేసి బొల్లారం స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను విన్నవించటానికి వెలితే కమీషన్ కనీసం తమకు కలిసే అవకాశం ఇవ్వలేదని అదేవిధంగా కమీషన్‌కార్యాలయం ఎదుట భైఠాయించగా పోలీసులు తమను అక్రమంగా అరెస్టు చేశారని వారు తెలిపారు రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తాము నిరంతరం పోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ ధర్నాలో మంథని ప్రాంతానికి చెందిన భండారి ప్రసాద్, మబ్బు తిరుపతి, పరశవేన మోహన్ యాదవ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ పోస్టర్ల ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము అభిలాష్ తెలిపారు. క్విజ్‌కు సంబంధించిన పోస్టర్లను శనివారం పెద్దపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా అమ్మాయిలకు ఛార్జింగ్ స్కూటీ, అబ్బాయిలకు ల్యాప్ టాప్, ద్వితీయ బహుమతిగా స్మార్ట్ ఫోన్, తృతీయ బహుమతిగా ట్యాబ్‌లను ప్రదానం చేయడం జరుగుతుందని, క్విజ్‌లో పాల్గొనే వారు లింక్ మెసేజ్ కోసం 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, అందులో వివరాలు నమోదు చేసి, 0085 రెఫరల్ కోడ్‌ను నమోదు చేయాలని, జూన్ 2న పరీక్ష ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, అనిల్, ప్రశార్, విజయ్, మణికంఠ, సాయి చరణ్, రాహుల్, అరవింద్, హరీష్ తదితరులున్నారు.

# ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతాం

**- నిత్య యోగా సాధనతో ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వ హించగలుగుతామని, నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్య యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం నాడు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించి యోగా నిపుణులచే పోలీసు సిబ్బందికి యోగాలో శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు దినచర్య, జీవన విధానం మిగతా వారితో పూర్తి భిన్నంగా ఉంటుందన్నారు. ఇందుకు గాను మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని, ప్రస్తుత పరిస్థితిలో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదన్నారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రత్యేకంగా మనకు అందుబాటులో ఉన్న ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవాలన్నారు. 40 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్, యాదగిరి, సిఐలు అనిల్ కుమార్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్యాలలో మెప డైరీల ఆవిష్కరణ



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పెద్దమ్మ గుడి ఆవరణలో మెపా 2023 డైరీలను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవేందర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొజ్జ నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ముదిరాజుల విద్య, ఉద్యోగాలలో, రాజకీయ రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ కొంక మల్లేశం, యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, గంగయ్య, నీలం రవి, గంగాధర్, ధర్మేందర్, రాకేష్, కిషన్ పాల్గొన్నారు.

# కేసిఆర్ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం

**- దేశంలో లేని పథకాలు రాష్ట్రంలో అమలు**

**- కొలిమికుంటలో ఒక కోటి యాభై లక్షలు అభివృద్ధి పనులు ప్రారంభం**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సుడా చైర్మెన్ జివి క్రిష్ణారావు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ఒక కోటి యాభై లక్షల నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయనిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు పరిపాలించిందని, ప్రస్తుతం బిజేపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉందని, ఈ రెండు పార్టీలు రైతులను గాని, ప్రజలను గాని పట్టించుకోలేదనిఆరోపించారు. ఈ సందర్భంగా ఫ్యూడల్ చానల్‌డ్రైన్ యాభైలక్షలు, వీధి దీపాలు పది లక్షలు, ఓపెన్ జిమ్ ఐదు లక్షలు, అంతర్గత సిసి రోడ్డు పది లక్షలు సిడిపి నిధుల నుండి అంబేద్కర్ భవనానికి మూడు లక్షలు, వైకుంఠ దామం కరెంటు లైనుకు రెండున్నర లక్షలు, మహిళా సంఘం భవనంకు మూడు లక్షల ఆరవై వేలు, ఎస్‌డిపి నిధుల నుండి మహిళ సంఘం భవనానికి నాలుగు లక్షలు, ముదిరాజ్ సంఘం భవనానికి నాలుగు లక్షలు, మూన్నురుకాపు భవనానికి నాలుగు లక్షలు, గౌడ సంఘం భవనానికి నాలుగు లక్షలు, సిసి రోడ్డు రెండు లక్షలు, ఉపాధి హామీ పథకం నుండి అంతర్గత సిసి రోడ్డు ఇరువై లక్షలు, ఫ్యాక్స్ ఎరువుల గోదాం ప్రారంభం సుమారు ముప్పై లక్షలు, అభివృద్ధి పనులను ప్రారంభించారు. అంతకుముందు అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేయగా మహిళలు కోలాటం డప్పులతో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్, సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపిటిసి తోట కోటేష్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, సుడా వైస్ చైర్మెన్ నాయక్, సుడా డైరెక్టర్ నేతి రవి, వంగర రవి, తిరుపతి నాయక్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, ఫ్యాక్స్ వైస్ చైర్మెన్‌ముద్దం తిరుపతి, డైరెక్టర్ సత్తు నర్సయ్య, చొక్కల్ల తిరుపతి, ఆకుల సురేష్, సత్తు తిరుపతి, నెల్లి లక్ష్మణ్, పోగుల రమేష్, మాచర్ల రమేష్, వెంకటరమణారెడ్డి, అజయ్‌కుమార్ గౌడ్, మచ్చ రమేష్, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి, ఎంపిడిఓ రాజగోపాల్ రెడ్డి, సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే బిసిలకు సముచిత న్యాయం

**రామడుగు ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనోలనే బిసిలకు అన్ని రంగాల్లో సముచిత న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని కంటిరవ స్టేడియంలో ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన కదారి రాజేష్ కన్నా కురుమ సంఘం ఆద్వర్యంలో పాలాబిషేకం చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగుబలహీన వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేస్తుందని ఇందుకు ఉదాహరణే కర్ణాటకలో కురుమ సామాజిక వర్గానికి చెందిన సిద్ద రామయ్య ముఖ్యమంత్రి కావడం అని మిగితా కాంగ్రెస్ పాలిత ఏకమై కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురమ సంఘం కుల పెద్దలతో పాటు కాంగ్రెస్ నాయకులు అంజయ్య, మల్లేశం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆర్ఆర్ఆర్ ( రెడ్యూస్, రీ యూస్, రిసైకిల్ ) సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఇంటిలో వాడిన బట్టలు, పాత పుస్తకాలు, వాడిన షూస్, బోమ్మలు, ప్లాస్టిక్ ఐటమ్స్, ప్రజల దగ్గర సేకరించి లేని వారికి ఇస్తే ఉపయోగపడుతాయని అన్నారు. మిగిలిన వస్తువులని రిసైకిల్ చేసే కంపెనీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వార్డులో తప్పనిసరిగా తాత్కాలిక ఆర్ఆర్ఆర్ సెంటర్, పర్మనెంట్ ఆర్ఆర్ఆర్ సెంటర్స్ ఉంటాయని అన్నారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ రావికంటి రాజ్ కుమార్, కమీషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, సిల్ ఆర్పీలు, ఆర్పీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ ను సన్మానించిన నాయకులు



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ కె. రామకృష్ణ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సన్మానించి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, పాకాల సంపత్ రెడ్డి, నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్, మెరుగు మణికంఠ, అక్కల సుధాకర్, పిట్టల అరుణ్ కుమార్, మ్యాడగోని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం కొండగట్టు అటవీ ప్రాంతంలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకై మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా వ్యర్ధ పదార్ధలను సేకరణ జరిపారు. ఈ సందర్భంగా కొండగట్టు ఆలయ పరిసరాలు అటవీ పరిధీలో సిబ్బంది, స్థానికులు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణకై అవగాహన కల్పిస్తూ ఆయా ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్ధ పదార్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి లతా, డిప్యూటి రేంజ్ అధికారి మౌనిక, కొండగట్టు ఫారెస్ట్ బీట్ అధికారి సాయిరాం, కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట సర్పంచ్ కృష్ణా రావు, డబ్బు తిమ్మాయపల్లి ఎంపిటిసి జగన్‌మోహన్, ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి తో పాటు కొడిమ్యాల ఫారెస్ట్‌రేంజ్ పరిధీలోని అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యార్థుల ప్రతిభకు ఈ ఎగ్జిబిషన్ నిదర్శనం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆర్ట్ ఎగ్జిబిషన్ తెలంగాణ సాంఘీక,గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీల విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో క్రియేటివ్ హారిజన్స్ పేరుతో ఆర్ట్,ఫోటోగ్రఫీ ప్రదర్శనను నిర్వహిస్తోంది.రెండు రోజుల పాటు ఈ ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.క్రియేషన్ హారిజన్స్ అనేది సృష్టి ఆర్ట్ గ్యాలరీ మధ్య ఒక సహాకార ప్రదర్శన,ఇందులో తెలంగాణ సాంఘీక,గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీస్ విద్యార్థులు రూపొందించిన ప్రింట్లు, పెయింటింగ్‌లు, ఫోటోగ్రాఫ్‌ల ఆకర్షణీయమైన కలగలుపు ఉంటుంది.ఈ ఎగ్జిబిషన్ నుషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనార్టీ సంక్షేమం, వికలాంగుల సంక్షేమం, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ఎస్సీ డిడి సెక్రటరీ రాహుల్ బొజ్జా,గిరిజన సంక్షేమ కమిషనర్ డా.క్రిస్టినా చోంగ్తు టిఎస్/టిడబ్ల్యూఆర్ఈఐఎస్ సెక్రటరీ డి రోనాల్డ్ రోస్‌తో సహా పలువురు గౌరవనీయ అతిథులు హాజరయ్యారు.గతంలో రాష్ట్రం నిర్వహించిన వర్క్‌షాప్‌ల ద్వారా పిల్లలతో సంభాషించిన సీనియర్ కళాకారుల ప్రదర్శన ఎగ్జిబిషన్‌లో ఉంచారు.ఈ ఈవెంట్‌లోని అనేక రకాల పరిశ్రమల నాయకులు,వివిధ నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులు అలంకరించారు.నిర్వాహకులు ప్రదర్శన నిర్వహణలో వారి అద్వితీయమైన ప్రయత్నాలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందనలు తెలిపారు.విద్యార్థులు



అద్భుతమైన ప్రతిభ అంకితభావంతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# 22న జగిత్యాల జిల్లా బంద్ సక్సెస్ చేయాలి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆరుగాలం రైతన్నలు కష్టించిన పంటలను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లోకి పోతే మిల్లర్లు తాలు తప్ప పేరిట రైతులను దోపిడి చేస్తున్నారని ప్రభుత్వ ఆదేశాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని దోపిడిని నిరసిస్తూ ఈ నెల 22న తలపెట్టిన జగిత్యాల బంద్‌ను అన్నివర్గాల ప్రజలు బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా రైతాంగం ప్రజలను కోరారు.శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఆరుగాలం ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి చేతికి అందిన తర్వాత కూడా కొనుగోలు కేంద్రాల్లో తమ తాలు,తప్ప,తరుగు పెరిట పెడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు.గతానికి నేటికి నిబంధనలలో తేడా లేకపోయినా గతం కంటే నాణ్యమైన ధాన్యం అందిస్తున్నా తాలు తప్ప పేరుతో క్వింటాలుకు 5 నుంచి 10,8,9 కిలోలు అధిక తూకం వేస్తున్నటువంటి పరిస్థితి కొనుగోలు కేంద్రాల్లో కనిపిస్తోందన్నారు.దీనిపై ఎన్ని నిరసనలు తెలిపినా ప్రభుత్వ యంత్రాంగం చేసే చర్యలు ప్రకటనల వరకే పరిమితమవుతున్నాయని అన్నారు. ఆచరనలో పూర్తిగా విఫలం కావడంతో రైతులు ఆరుగాలం పండించిన కష్టాన్ని మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నేడు ఉందన్నారు.గత్యంతరం లేని పరిస్థితిలో జగిత్యాల జిల్లా రైతాంగం తరుపున 22న సోమవారం రోజున జిల్లా బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లా బంద్‌కు అన్ని వర్గాలు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు పలికి ఈ బంద్‌ను విజయవంతం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చేల రైతుల పోరాటానికి సహకరించాలని జగిత్యాల జిల్లా రైతాంగం కోరారు.ఇందులో జిల్లా రైతులు మ్యాకల మహేష్,కొట్టాల మోహన్‌రెడ్డి, వేముల కరుణాకర్, క్యాతం సాయిరెడ్డి, సామిరెడ్డి, బుచ్చిరెడ్డి,బందెలా మల్లయ్య, మెక్కొండ రామిరెడ్డి, నర్సా రెడ్డి, రాకేష్,అఖిల్,రమేష్‌లు ఉన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి**

**వీణవంక, ప్రభాత వార్త:** ఆయుష్మాన్ భారత్ జన ఆరోగ్య సమితిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంతో పాటు చల్లూరు పిహెచ్‌సి లో గర్భిణీ స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి హజరై మాట్లాడుతూ.... పిహెచ్‌సి కి వచ్చిన రోగులకి ఎటువంటి మందులు ఇవ్వాలి, వారి పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య చికిత్సలు ఏ సమయంలో ఏ వైద్యం అందించాలని హస్పటల్ డెవలప్‌మెంట్ సమస్యల గురించి చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎంపిడివో శ్రీనివాస్, సర్పంచులు, డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ పి. రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్స్ పి. విజయ శ్రీధర్ ఆచారీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు సంఘాల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బంద్‌ను విజయవంతం చేయండి



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో శనివారం రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ సోమవారం జగిత్యాల జిల్లా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైస్ మిల్లులు తప్ప తాళు పేరుతో 5 నుంచి 10 కిలోలు అదనంగా కోత పెట్టడం సరైంది కాదని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మిల్లర్లతో అధికారులు మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు.లేని యెడల రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.సోమవారం జరిగే బంద్‌కు వ్యాపార వేత్తలు,వాణిజ్య సంస్థలు,వివిధ రాజకీయ నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు,రైతులు,రైతు సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డం జీవన్‌రెడ్డి,సురకంటి ముత్యంరెడ్డి,బండ నరసింహారెడ్డి,సింగిరెడ్డి సురేంధర్‌రెడ్డి,రేకులపల్లి తిరుపతిరెడ్డి,చిన్నాడి తిరుపతిరెడ్డి,గంగారెడ్డి,జంగడి గంగారెడ్డి,పొద్దుటూరి రాజిరెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గని కార్మికుల IIవ వేతన ఒప్పందం ఖరారు

**- సిఐటియు జెబిసిసిఐ సభ్యులు మంద నర్సింహా రావు**



**గోదావరిఖని, ప్రభాతవార్త.** ఈ నెల 19, 20 తేదీల్లో కోల్‌కత్తాలో జరిగిన 11వ జెబిసిసిఐ 10వ సమావేశంలో యాజమాన్యానికి ఐదు జాతీయ కార్మిక సంఘాలతో కుదిరిన ఒప్పందంలో అన్ని కార్మిక సంఘాలు అంగీకరించి సంతకాలు చేసినట్లు సిఐటియు జెబిసిసిఐ సభ్యులు మంద నర్సింహా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అలన్ని అలవెన్సులపై 25శాతం పెంచేందుకు అంగీకారం, జీతాన్ని లెకి ౦్చేటప్పుడు పైసల్లో కాకుండా రూపాయలు పది రౌండింగ్ ఆఫ్ చేయడానికి అంగీకరించారు. అండర్ గ్రౌండ్ అలవెన్స్ ఫ్రజీఇంగ్‌తో 9శాతం నుంచి 11.25శాం పెంచారు. 4శాతం స్పెషల్ 5శాతం ఫ్రీజింగ్‌తో పెంచారు. 2శాతం హెచ్‌ఆర్‌ఎను 2.5 శాతం ఫ్రీజింగ్‌తో పెంచారు. మున్సిపల్, కార్పొరేషన్, మెట్రోపాలిటీ సిటీలకు 9, 18, 27 శాతం, సెంట్రల్ గవర్నమెర్ రూల్స్ ప్రకారం చెల్లిస్తారని, తదితర విషయాలపై ఒప్పందం జరిగినట్లు తెలిపారు.

## అక్రమ నిర్మాణాన్ని ఆపాలని టవర్ ఎక్కిన వ్యక్తి

**- మండల అధికారులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఆగని నిర్మాణం**

**- టవర్ ఎక్కగానే స్పందించి, నిర్మాణదారుడికి నోటీసు జారీ చేస్తామన్న అధికారులు**

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నాడని ఆరోపిస్తూ గత రెండు రోజులుగా నిరసనల హోరు కొనసాగుతుండగా, శనివారం రోజున పట్టణానికి చెందిన జిల్లెళ్ల ఉపేందర్ అనే వ్యక్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భర్త క్రిష్ణమూర్తి అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నాడని, వెంటనే పనులు నిలిపివేయాలని పలు మార్లు మండల, జిల్లా స్థాయి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ సెల్ టవర్ ఎక్కడంతో ఒక్కసారిగా మండల కేంద్రంలో ఉద్రిక్తతకు దారి తీసింది. ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎంపిడిఓ రమాదేవి అతనితో మాట్లాడి ఇంటి నిర్మాణం కొనసాగుతున్న వద్ద తూర్పు వైపు రోడ్డు గూర్చి గతంలో చేసిన తీర్మాణాలను పరిశీలించి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు నిర్మాణ పనులు ఆపివేయాలని నోటీసు జారీ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించిన ఉపేందర్ టవర్ దిగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి, ఉపేందర్‌కు మద్ధతుగా నిలిచారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ముత్తారంలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**ముత్తారం, ప్రభాతవార్త.** నేడు ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ బస్టాండ్ వద్ద భారత మాజీ ప్రధాన స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి హాజరవు కావాలని కోరారు.

# తెలంగాణలో కర్ణాటక ఫలితాలు పునరావృతమవుతాయి

## మాజీ సిఎల్పీ నేత కె. జానారెడ్డి

*నాగార్జునసాగర్, మే 20, (ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో కర్ణాటక ఫలితాలు పునరావృతమవుతాయని మాజీ సిఎల్పీ నేత కె. జానారెడ్డి అన్నారు. శనివారం నాగార్జునసాగర్‌లో తన నివాసంలో శాఖాపురం మాజీ సర్పంచి వంశిచంద్ర టిఆర్ఎస్ పార్టీ నుండి తన అనుచరులతో జన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని టిఆర్ఎస్ పార్టీలో పదేళ్ళలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు రైతులకు రుణమాఫీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. టిఆర్ఎస్ నుంచి మాజీ సర్పంచి వంశీ చంద్ర జానకిరామ్ నిడమనూరు నుంచి కోలాశ్యామ్ రసీద్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రారంభోత్సవానికి దేవేందర్ నాయక్‌కు ఆహ్వానం



*చింతపల్లి,20మే,(ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం పికె మల్లేపల్లి గ్రామంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మించిన కాటమయ్య దేవాలయ ప్రారంభోత్సవానికి ఆలయ నిర్వాహకులు ఆవుల రమేష్ ఆధ్వర్యంలో శనివారం దేవరకొండ మాజి మున్సిపల్ ఛైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్‌ను కలిసి గౌరవ అతిథిగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూతెలంగాణలోని జనాపద వీరుల జీవితాలు ,ఆయా కులాల విశిష్టతను తెలిపే చరిత్రలు ఉన్నాయని, అలాంటివాటిలో కాటమయ్య చరిత్ర ఎంతో వైశిష్టం కలినదని,నేటి సమాజం ఆయన చరిత్రను తప్పక తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి పందుల శ్రీను,జెల్ల శ్రీను,జెల్ల అబ్బయ్య, బాడిగ అంజయ్య, పోలె నరేష్, అనిమళ్ల లాభన్,యువజన నాయకులు,ఎనిమల్ల రమేష్, చింతకుంట్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మిడియట్‌లో ప్రతిభ కనబరిచిన చరిత్ర

*దేవరకొండ,20మే,(ప్రభాతవార్త:*

ఇంటర్మిడియట్ ద్వితీయ సంవత్సరంలో దేవరకొండ పట్టణం గాంధీ బజారుకు చెందిన బొడ్డుపల్లి చిరిత్ర 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలవడం గర్వకారణమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్అన్నారు. శనివారం పట్టణంలోని విద్యార్థిని చరిత్రను ఆమె తల్లిదండ్రుల సమక్షంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించడం సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తితో పై చదువుల్లో మరెన్నో ర్యాంకులు సాధించాలని, లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంఘం తరుపున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్‌విటి , బిసి సంక్షేమ సంఘం నాయకులు చొల్లేటి బాస్కరాచారి, ఎన్ఎన్ చారి, నేతల వెంకటేష్, రాచమల్ల నాగయ్య,భీష్మచారి, లింగంపల్లి మధు, వాల్దాస్ రవి తదితరులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ఎస్సైని ఆహ్వానించిన దేవస్థానం కమిటీ

*రాజాపేట (ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాధపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శనివారం ఆలయ కమిటీ సభ్యులు, రాజాపేట ఎస్సై సుధాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐని ఆలయ కమిటీ సభ్యులు చేనేత శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ శనివారం రోజున ఉదయం 11 గంటలకు అత్యంత వైభవముగా జరిగే శ్రీ స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఎస్ఐని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు బొడ్డుల వెంకటేశం, సామల భాస్కర్, కటకం పెద్ద వెంకటేశం, గుజ్జ రామచంద్రం, బూరెల శ్రీనివాస్, సామల పరమేష్‌లు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

*రాజాపేట (ప్రభాతవార్త:*



మండలంలోని సోమరం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో వాటర్ క్యాన్లు పంపిణీ శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు భూపతి యాదగిరి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, నాగపురి సదానందం, రంగ నరేష్, రంగ ఆంజనేయులు, ఎండి మద్దుమ్, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్ రెడ్డి, జంగా యాదగిరి, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్, గ్రామ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెద్దవూర, మే 20 (ప్రభాతవార్త:*



పెద్దవూర మండలం చింతపల్లి తండా గ్రామానికి చెందిన జటావత్ జగన్‌నాయక్ ఇటీవల మరణించిన విషయాన్ని గ్రామ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి తెలియజేసి ఆర్థిక ఇబ్బంది పడుతున్న విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్‌కు తెలియజేయడంతో వారు వెంటనే 100కెజీల బియ్యాన్ని సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేందర్‌నాయక్, మెండె సాంబయ్య, జానపాటి సైదులు, ఐతబోయిన వెంకన్న గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# పిడుగు పడి గేదె మృతి

*పెద్దవూర, మే 20 (ప్రభాతవార్త:*



పిడుగు పడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని గేమ్యానాయక్ గ్రామపంచాయతీ జగ్రాం తండాలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రమావత్ హరి అనే రైతు రూ.80వేల విలువ చేసే గేదె పిడుగు పడటంతో చనిపోవడం జరిగిందని తెలిపారు.

# కుల వృత్తిదారులకు ఆర్థిక సహాయం ప్రకటించడం హర్షనీయం

*చండూరు,20మే,(ప్రభాతవార్త:*



కుల వృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం హర్షనీయం అని మేదరి కులవృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి జుర్రిగల వెంకన్న అన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి వర్గాలు అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. బిసిలలో సబ్బండ వర్గాలవారు దీని ద్వారా అభివృద్ధి చెందుతారని , బిసికులాలన్ని ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలి - ఎంపిపి

*నార్కట్‌పల్లి, మే 20 (ప్రభాతవార్త*

ఎన్నో ఏళ్ళుగా మండల వాసుల కలగా మిగిలిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటును నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య రాష్ట్ర మంత్రి వర్యులు జగదీశ్వర్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డిల సహకారంతో ఏర్పాటు చేయించినందున ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డిడ నరేందర్ రెడ్డి మండల మరిము చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలను కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన చేంబర్లో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్‌తో కలిసి కళాశాల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి కావలసిన అన్ని సౌకర్యాలతో అన్ని హంగులతో మండల కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు అయ్యిందని, ఈ విద్యాస ంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆన అన్నారు. ఎంపిసి, బైపిసి, హెచ్ఈసి, సిఈసి లతో పాటు ఒకేషనల్ కోర్సులు ఎం ఎల్‌టి, ఎంపిహెచ్ బడ్యు కోర్సులు,



విశాలమైన మైదానంలో క్రీడలు, సాస్కృతిక కారర్యక్రమాల నిర్వహణ, ఎంసెట్, నీట్ లలో రానించే విధంగా వ్యక్తిత్వ వికాపం, కమ్యునికేషన్ స్కిల్స్ పెంపొందే విధంగా తరగతులు నిర్వహించేందుకు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కాలర్‌షిప్ సౌకర్యాలు ఉంటాయని ఆయన అన్నారు. వేరే ప్రాంతాలకు వెళ్ళి వ్యయప్రయాసలకోర్చకుండా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మంచి విద్యను అందరూ పొందాలని ఆయన కోరారు.

## ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత మీకోసం కార్యక్రమంలో సిఐ మొగిలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని ఎల్లారెడ్డిపేట సిఐ మొగిలి అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు శనివారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..ప్రజలకోసమే పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపించిన నేరస్తులు షెల్టర్ తీసుకొని ఉన్నా తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు యువత పాల్పడకూడదని, చెడు అలవాట్లకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో గంజాయి మూలలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామస్తుదేనన్నారు. అలాంటిది ఏదైన ఉన్నచో పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు బద్రత, ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ప్రజలు తమ వ్యక్తి గత బ్యాంకింగ్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో వచ్చే



ఓటిపి, ఓఎల్ఎక్స్, పేటిఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసిలను అప్‌డేట్ చేయాలని వచ్చే మెసెజ్‌లకు స్పందించకూడదన్నఆరు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930టోల్‌ఫ్రీ నంబర్‌కు డైయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహెష్, ఏఎస్సై ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి రాజేందర్, హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రైతు బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*

ఈనెల 22న జిల్లా వ్యాప్తంగా రైతులు చేపట్టబోయే బంద్ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన వరిధాన్యాన్ని తప్ప తాలు పేరిట ఐదు కిలోల పైన తరుగు రైతుల వద్ద నుండి కోత విధించి రైతులను ఆర్థికంగా నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రైతులు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న బంద్‌కు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులంతా మద్దతు తెలిపి బంద్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, గంగోని బాలయ్య, చెన్నూరు శివకుమార్, అందె మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయానికి ఆర్థిక సాయం అందజేత

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

మండలంలోని కొత్తదాంరాజ్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న నల్ల పోచమ్మ దేవాలయానికి తమ వంతు సాయంగా కొత్తదాంరాజ్ పల్లి గ్రామ నాయకులు రూ.31,116 నిధులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, సురకంటి కమలాకర్, గజ్జి రాజరెడ్డి, గడ్డం నరేష్, నేవూరి శ్రీధర్, బద్దం చందు, మరిపెల్లి నర్సయ్య, బెజ్జారపు సంతోష్, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన గ్రామ దేవతల మొదటి వార్షికోత్సవం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామాల్లో గత సంవత్సరం గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట జరిగింది. శనివారం మొదటి వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ అభ ఆంజనేయస్వామి ఆలయం ముందు హోమాలు జరిపి గ్రామ దేవతలకు పోచమ్మ ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పాల్గొని పోచమ్మ బోనాన్ని ఎత్తుకొని పోచమ్మ గుడికి వెళ్లి గుడి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉషన్నపల్లి గ్రామ ప్రజలను గ్రామదేవతలు పోచమ్మతల్లి చల్లగా చూసి వారిని కాపాడాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలలో స్థానిక సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,స్థానిక ఎంపిటిసి కదురు మానస పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిద రామయ్య, ముస్కు మల్లారెడ్డి,ముస్కు



రాములు,ముసుకు సతీష్,ఆవుల రాములు,వేద పండితులు అంబరీ శర్మ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై టాస్కోఫోర్స్ అధికారుల తనిఖీలు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



రైతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎరువుల దుకాణదారులు నకిలీ విత్తనాలు నకిలీ మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల టాస్క్ టీం వ్యవసాయ అధికారి ఉమాపతి,జూలపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణలు తనిఖీ చేశారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని రాఘవేంద్ర సాయి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలపై ఆరా తీసి దుకాణాదారుల స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు దుకాణాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలను అమ్ముతే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## జన ఆరోగ్య కమిటీలు ఏర్పాటు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జన ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు జూలపల్లి వైద్యాధికారి సంపత్‌రెడ్డి తెలిపారు. శనివారం జూలపల్లి వడ్కా పూర్,వెంకట్రావు పల్లి,తెలుకుంట,పెద్దాపూర్ గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సబ్ సెంటర్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌గా పరిగణలోకి వస్తుందని తెలిపారు. సబ్ సెంటర్లలో చైర్‌పర్సన్‌గా సర్పంచులు పిహెచ్‌సిలో చైర్‌పర్సన్‌గా ఎంపీపీ ఉంటారని జెఎస్ కమిటీలలో తహసీల్దార్ మండలాల అభివృద్ధి అధికారి ఉపాధ్యాయులు ఐసీడీఎస్ సూపర్వైజర్లు వైకెపి మెంబర్స్ ఏఎన్ఎం ఆశాలు కమ్యూనిటీ మెంబర్లు గా ఉంటారని ఆయన తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రతినెల మూడో శనివారం



సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందుతున్న తీరుపై పరిశీలిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుమట్ల రమాదేవి లతో పాటు వైద్యాధికారులు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా బీర్‌పూర్, తాళ్లధర్మారం,తుగూర్,ధర్మపురి,జైనలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బిఎస్ లత సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ల తీరు పరిశీలించారు.కొనుగోలు కేంద్రానికి ధాన్యంను తీసుకువచ్చిన కొనుగోలు చేసిన ధాన్యంను వెంటనే లోడింగ్ రైస్ మిల్లులకు తరలించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్యం పకడ్బందీగా అమలు చేయాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అధికారులను ఆదేశించారు.ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామ పంచాయతీని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల పరిశుభ్రత,డ్రైనేజి పూడిక తీతపనులు,మురికి కాల్వలలోని దోమల నివారణ,పిచ్చి మొక్కల నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీలోని ఎస్ఎస్‌జి మహిళలు,అంగన్వాడీ మహిళలు,ఆశా వర్కర్లుతో,గ్రామ పెద్దలతో సమన్వయం చేసుకొని గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించి గ్రామ పంచాయతీ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రత కూడా సాధ్యమవుతుందని ఆమె అన్నారు.చెత్త వేసేటప్పుడు తడిచెత్త,పొడిచెత్త రెండు వేరు వేరుగా చేసి ట్రాక్టర్‌లో వేయాలని,అలాగే ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆశావర్కర్లు,అంగన్వాడీ మహిళలతో,ఎఎన్ఎంలతో సిజేరియన్ లేకుండా గర్భిణీలకు సాధారణ డెలివరీలు,అయ్యే విధంగా



ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అదే విధంగా కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారు విధిగా కళ్లజోడు వాడాలని కలెక్టర్ సూచించారు.ఎండ ఎక్కువగా ఉన్నందున వృద్ధులు,చిన్నపిల్లలు బయట తిరగకూడదని,వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధించిన జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం బిఆర్ఎస్‌లో ఆశావాహులు..?



**- పార్టీ అధిష్టానంతో టచ్‌లో ఉండి క్యాడర్‌ను కలుస్తున్న వైనం**
**- పార్టీ టికెట్ మాదే అని ధీమా వ్యక్తం చేస్తున్న ఆ నలుగురు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గం టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీలో ఆ నలుగురు ఆశావాహులు పట్టువదలని నాయకులుగా ముందుకు సాగుతున్నారు. పార్టీలో అన్ని పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. దాదాపు నెల రోజుల క్రితం పోయిన నెల 18వ తేదీన రామగుండం నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులైన టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, రామగుండం కార్పొరేషన్ మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ తదితర బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అయిదుగురు నాయకులను పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆహ్వానించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని, వారి అభిప్రాయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకొని పోతానని ఈ మేరకు ఒక నివేదిక కూడా పార్టీ అధిష్టానంకు సమర్పిస్తానని వారికి ఆయన చెప్పి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడవద్దని, పార్టీ నాయకత్వంకు అనుకూలంగా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఆ అయిదుగురు ఆశావాహులకు ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ ఖచ్చితంగా సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఆ మేరకు ఆశావాహులు కూడా అదే పద్ధతిలో కొనసాగుతున్నారు. ఆ తరువాత గోదావరిఖని సింగరేణి జిఎం ఆఫీసర్ గ్రౌండ్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను రామగుండం ఎమ్మెల్యే నియోజక వర్గ స్థాయిలో ఏప్రిల్ 25వ తేదీన కోరుకంటి చందర్ నిర్వహించారు. ఆ సభకు ఈ ఆశావాహులు తమకు ఆహ్వానం లేదని, ఆ ఆవిర్భావ సభకు హాజరు కాలేదు. ఆ తరువాత మే 8వ తేదీన రాష్ట్ర మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గోదావరిఖనిలో జరిగిన నవ నిర్మాణ సభ గొప్పగా జరిగింది. ఈ సభకు కూడా ఎమ్మెల్యే నుంచి ఆహ్వానం లేక హాజరు కాలేదని పేర్కొన్నారు. అయితే ఇందులో జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆశావాహులలో ఒకరిగా కలిసిన టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మాత్రం ఆ తరువాత ఎమ్మెల్యే నిర్వహించిన ఆ రెండు సభలకు హాజరయ్యారు. టికెట్ ఆశిస్తున్నాను అనే సంకేతాలు మాత్రమే ఇచ్చినట్లు ఆయన చెబుతున్నారు. అప్పటి నుంచి ఆ నలుగురు మాత్రం ఏ ఆహ్వానం లేకపోవడంతో వారు సమావేశాలకు హాజరు కాలేదు. అయితే వీరు మాత్రం పార్టీ అధిష్టానంకు చెందిన నాయకులను వరుసగా కలుస్తున్నారు. పార్టీ నాయకత్వంతో కలిసి నాయకత్వంతో టచ్‌లోనే ఉంటున్నారు. పార్టీ టికెట్ సమయం సందర్భంగా ఆ ప్రస్తావన వస్తుందని, అందుకోసమే రాష్ట్ర రాజధాని నగరానికి వెళ్లాల్సి వచ్చిందని కూడా మిర్యాల రాజిరెడ్డి, పాతపల్లి ఎల్లయ్య యాదవ్, కందుల సంధ్యారాణి, కొంకటి లక్ష్మినారాయణ తెలిపారు. దీంతోపాటు ఈ సారి పార్టీ టికెట్ తమకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయిన వారు పార్టీ కార్యకర్తలను ఎప్పటికప్పుడు కలుస్తున్నారు. అటు అక్కడి నాయకత్వంతో టచ్‌లో ఉంటున్నారు.

### కోలేటి దామోదర్ ?

ఈ ఆశావాహుల జాబితాలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ కూడా ఉన్నారు. కోలేటి దామోదర్ కూడా రామగుండం వాస్తవ్యుడు. ఆయన కూడా ఈ సారి తనకు బిఆర్ఎస్ పార్టీ టికెట్ రామగుండం నుంచి తనకు కావాలని పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను టికెట్ అడుగుతున్నారు. పార్టీ అధినేతతో తనకు సత్సంబంధాలు ఉన్నాయి. ఈ సారి తనకు ఎమ్మెల్యేగా రామగుండం బిఆర్ఎస్ పార్టీ టికెట్ వస్తుందని భావిస్తున్నారు. అధిష్టానం తనకు పార్టీ తరుపున రంగంలోకి దిగాలని ఆదేశిస్తే తప్పకుండా ఎన్నికలలో పోటీ చేసి రామగుండంలో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**బిఆర్ఎస్ పార్టీ టికెట్ నాగే అంటున్న ఎమ్మెల్యే చందర్... :** పార్టీ అధినేత అనేక సందర్భాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తామని కెసిఆర్ ప్రకటించారు. అందులో యువ నాయకులు, భావితరాలకు కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి కెటిఆర్ ఆశీస్సులు ఉన్న కోరుకంటి చందర్‌కు ఈ సారి రామగుండం ఎమ్మెల్యే టికెట్ తప్పక కేటాయిస్తారని ఇక్కడి వర్గాలు బహిరంగంగా చెబుతున్నారు.

# తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు సైనికుల్లా కృషి చేయాలి

**- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ పార్టీని మరింత బలపరచాలి**
**- కేంద్ర మత్స్య, పాడి పరిశ్రమ శాఖల మంత్రి పురుషోత్తం రూపాలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కేంద్ర మత్స్య, పాడి పరిశ్రమ శాఖల మంత్రి పురుషోత్తం రూపాలు పిలుపునిచ్చారు. లోక్ సభ ప్రవాస్ యోజనలో భాగంగా రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ సమావేశానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలుకు స్థానిక ఎన్టీపీసీ గెస్ట్‌హౌస్ వద్ద మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి, బిజెపి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ శనివారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. మల్కాపూర్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ గృహంలో అల్పాహారం అనంతరం బూత్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. తదనంతరం డాక్టర్ క్యాస శ్రీనివాస్ ఆసుపత్రిలో నియోజక వర్గంలోని ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. అనంతరం బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో శారదానగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో లోక్ సభ ప్రవాస్ యోజనలో కేంద్ర మంత్రి మండల అధ్యక్షులకు, శక్తి కేంద్రం అధ్యక్షులకు, బూత్ అధ్యక్షులకు రానున్న ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని, ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై రా ష్ట్రంలో ప్రతి గడపగడపకు తీసుకెళ్లి ఆ దిశగా పార్టీని బలపరచాలని



పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఈసారి బిజెపి జెండా తెలంగాణలో ఎగిరేలా కార్యకర్తలు, నాయకులు నిరంతరం శ్రమించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ, జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, పార్లమెంట్ కన్వీనర్ పి.మల్లికార్జున్, పార్లమెర్ విస్తరక్ కె .సురేష్, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి, దుబాసి లలిత మల్లేష్, రాపోలు కుసుమ కుమారి, బందారపు మల్లికార్జున్ గౌడ్, వడ్డెపల్లి రాంచందర్, మిట్టపల్లి సతీష్ కుమార్, చిలుక భారతి, పత్తి సంజీవ్ కుమార్, మండా నారాయణ రెడ్డి, దాసరి శ్రీనివాస్, జనగామ రాజలింగు, కర్రావుల డేవిడ్ రాజ్, సంపంగి శ్రీను, చంద్రశేఖర్ గౌడ్, మామిడి వీరేశం, భాషబోయిన వాసు, బుంగ మహేష్, అందె రాజ్‌కుమార్, గాండ్ల స్వరూప, ఈదునూరి చిరంజీవి, కొమ్ము శ్రీను తదితరులున్నారు.

## కేంద్ర మంత్రికి వినతులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గం, కార్పొరేషన్ పరిధిలోని గంగపుత్రులకు, బెస్త కులస్తులకు జీవనోపాధి కల్పించేందుకు గోదావరి నది ఒడ్డున పర్యాటన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గోదావరిఖనికి వచ్చిన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలుకు రామగుండం కార్పొరేషన్ గంగపుత్రుల సంఘం ప్రధాన కార్యదర్శి బంగారు సుభాష్, నియోజక వర్గ అధ్యక్షులు పారుపల్లి రాజలింగం శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో గంగపుత్ర సంఘం నాయకులు జకినబోయిన కనకయ్య, పెద్దపల్లి ఈశ్వర్, గబ్బెట వసంత్ కుమార్, దొంగరి ఆశాలు, తడబోయిన రాజశేఖర్, పుష్పలత, శాంత తదితరులున్నారు. అదేవిధంగా రామగుండం నియోజక వర్గ యువతకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి కల్పించాలని కోరుతూ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలుకు న్యూ ఇండియా



పార్టీ అధ్యక్షులు జెవి రాజు వినతి పత్రాన్ని సమర్పించారు. 500 కోట్ల రూపాయల బడ్జెట్‌తో ఈ ప్రాంతంలో డైరీ ఫారంను ఏర్పాటు, ఈ ప్రాంత నిరోద్యోగ యువతకు ఉపాధి చూపాలని కోరారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ప్రకటలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తుల సైబర్ నేరాల చేస్తున్నారని అన్నారు. నకిలి లాటరీలు, సోషల్ మీడియాలో నకిలి ఉద్యోగ ప్రకటనలు, బ్యాంక్ అంకౌంట్ సమాచారంతో సైబర్ నేరాలకు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తి గత సమాచారం సామాజిక మాద్యమాలలో పంచుకోకూడదని అన్నారు. ఏదైన సైబర్ క్రైం జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చు అని అన్నారు. జిల్లాలో సైబర్ నేరాలతో కొందరు మోసపోవడం జరిగిందన్నారు. అపరిచితుల వ్యక్తుల నుండి వచ్చే వీడియెకాల్స్ లిఫ్ట్ చెయవద్దని సూచించారు.

## కోర్టు కేసులలో శిక్షల శాతం పెరిగేల పని చేయాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రతి కేసులలో నిందుతులకు శిక్ష పడేల కోర్టు విధులు నిర్వహిస్తున్న అధికారుల పని చేయాలని జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పి కార్యాలయంలో కోర్టు డ్యూటి నిర్వహిస్తున్న అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కోర్టు కేసులలో శిక్షలా శాతాన్ని పెంచడం తప్పు చేసిన నిందుతులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం పేరుగుతుందని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని అన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు సాక్షులు వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీస్ అధికారుల పనితీరులో వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం కోర్టు డ్యూటి అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిసిఆర్‌బి సిఐ కృష్ణ కుమార్, కిరణ్, సిఎంఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 5ని సందర్శించిన జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్‌ను జిఎం చింతల శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ప్రాజెక్ట్ కోల్ బెంచ్‌లను పరిశీలించి, బోర్ హోల్స్‌ను తనిఖీ చేశారు. సిహెచ్‌పి ప్రీ వెబిన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ గ్యాలరీలలోని పని స్థలాల్లో జరుగుతున్న పనిని పరిశీలించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సూచనలు చేశారు. అదేవిధంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫైర్ ఫైటింగ్ విధానంపై చర్చించారు. దుమ్ము, దూళి లేవకుండా వాటర్ స్ప్రే చేయాలని, రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, డిజిఎం రామస్వామి, కాలరీ మెనేజర్ పొనగోటి శ్రీనివాస్, సర్వే అధికారి అశోక్, రాములు తదితరులున్నారు.

